

Task Management Apps

...In Page No. 23

Simple Tricks for you

...In Page No. 33



The Leading Technology & Career Magazine Since 1999

# కంప్యూటర్స్ ఫర్ యు

August 2018 ₹ 20

www.computersforyou.in

- Best Apps
- Smart Updates
- Google Updates
- Free Video Editors
- Socialmedia Updates
- Learning Websites
- Windows Tools
- Online e-books

## 20 WAYS TO EARN MONEY ONLINE



## 33 BEST USEFUL TIPS & TRICKS




World Class Gaming Store
Now in Hyderabad
PS3
XBOX ONE
All Gaming Consoles, Games CD'S ,Accessories (Sale's & Service's). PS4 PRO, PS4 SLIM,PS4, XBOX ONE X XBOXONE S, PS3, XBOX 360, PS2,PS VITA, PSP ETC..
Published & Distributed by
World of Multimedia
COMPRINT
1st Floor, Pavani Kamal, Opp. SBH Gunfoundry, Abids, Hyderabad. Ph - 040 66629647/48
e-mail : comprint@gmail.com
9248018430/31/34/36
For Demo Visit Us:
Watch on youtube.com/comprintmultimedia
Be our fan on facebook.com/comprintcdworld
Be our fan on twitter.com/comprint
www.comprintcdworld.com
*Conditions Apply
9154733845




✍ **కె. ఎస్ రామరావు , మచిలీపట్నం**

గత సంచికలో కంప్యూటర్స్ ఫర్ యులో అందించిన బ్లాగర్స్ - సంపాదన గురించిన వ్యాసం మాకెంతో ఉపయోగపడింది. ఈ సమాచారం కోసం నెట్‌లో ఎంత వెతికినా దొరకలేదు. కంప్యూటర్స్ ఫర్ యు పత్రిక నాలెడ్జి పరంగా ఎంతో ఉపయోగం.

✍ **ఆర్.అనురాధ, ఖమ్మం**

కంప్యూటర్స్ ఫర్ యు పత్రిక క్రమం తప్పకుండా చదువుతున్నాను. ఇటీవల కాలంలో మ్యాగజైన్ సకాలంలో అందడం లేదు. అందుకే చందా కట్టాం. మ్యాగజైన్ ఆన్‌లైన్‌లో కూడా లభ్యమవుతుంది. అయితే మాకు హార్డ్ కాపీ అంటేనే ఇష్టం.

✍ **టి. రాజేంద్ర రెడ్డి, రాజంపేట**

పత్రికను ఇటీవలే చూడటం జరిగింది. మ్యాగజైన్ చాలా ఉపయోగకరంగా ఉంది. కంప్యూటర్స్ ఫర్ యు పత్రిక ద్వారా తెలియని అనేక విషయాలు సులువుగా తెలుస్తున్నాయి. నెట్‌లో దొరకని సమాచారం కూడా ఇందులో లభిస్తుంది. మ్యాగజైన్‌తో పాటుగా పూర్తిగా ఆన్‌లైన్‌లో కూడా మీరు సమాచారం ఇవ్వగలరు.

***ఎడిటర్ :*** కంప్యూటర్స్ ఫర్ యు నుంచి పూర్తి స్థాయిలో వెబ్‌సైట్ వస్తుంది. టెక్ సమాచారం, బుక్స్ రెండు "www.computersforyou.in" అనే వెబ్‌సైట్ ద్వారా ఫిబ్రవరి 1వ తేధి నుంచి అందుబాటులో ఉంటుంది.


**CONTACT US :**

**PLUS PUBLICATIONS**

**COMPUTERS FOR YOU**

Ph No.s : 040-27616305, Cell : 98496 53985
e-mail : pluspublications@gmail.com
Website : www.computerbooksintelugu.com
Add : #1-9-646/1-4, First Floor, Beside SBH
Vidya Nagar, Hyderabad - 44



# కంప్యూటర్స్ ఫర్ యు

The Leading IT, Career, Education
& Youth Magazine in Telugu

Estd.1999 Vol : 19 Issue : 8 August 2018 ₹ 20


**చందా - పూర్తి వివరాలు లోపలి పేజీలలో ...**

| | |
|---|---|
| విడి ప్రతి | ₹ 20 |
| 12 నెలలకు | ₹ 240 |
| 24 నెలలకు | ₹ 480 |


**Editorial Staff :**

గౌరవ సంపాదకులు : సి.రామమోహన్ రెడ్డి
ఎడిటర్ ఇన్ చీఫ్ : సి. జనార్ధన్ రెడ్డి
సి.ధరణి కుమారి
సి.దీపికా రెడ్డి
సి. కార్తీక రెడ్డి
సి. సరస్వతి

**Legal Advisor** : వి.రామ్మోహన్
**Advt. Manager** : కె.సత్యానంద్
**Marketing Manager** : ఎం.కె.శ్రీనివాస్
**Photographer** : కేశవ్
**DTP & Design** : ఎస్.ఆర్.యాదగిరి

**For Magazines and Subscritpions Contact :**
**Cell : 98496 53985, 27616305**
**For Agents Contact :**
**Cell : 9849653985**

Printed, Published and owned by C. Janardhan Reddy and Printed at Bhaskar Printers, Nallakunta, Hyd. And Published at Vidya Nagar, Adikmet Road, Hyderabad - 44.
Editor : C.Janardhan Reddy ; All legal matters Subject to Hyderabad juridiction only.


✍ గమనిక : కంప్యూటర్స్ ఫర్ యు చందా లేదా గత సంచికలు లేదా సిబిటి సిడిలు కావాల్సిన వారు "M.O or D.D or Cq" తీసి పంపగలరు. డిడి లేదా చెక్కులు "PLUS PUBLICATIONS" పేరున తీయగలరని మనవి. నేరుగా ఆన్‌లైన్‌లో కానీ నెట్‌బ్యాంకింగ్ ద్వారా కానీ డిపాజిట్ చేయాలంటే పక్కన ఇచ్చిన ఆన్‌లైన్ బ్యాంక్ అక్కౌంట్‌లో చేయగలరు. మీ అడ్రస్‌ను మెయిల్ లేదా ఎస్ఎంఎస్ చేయగలరని మనవి.

## ONLINE ACCOUNT DETAILS

C.A.Name : PLUS PUBLICATIONS
C.A. Number : 060411100001653
IFSC Code : ANDB0000604
Bank Name & Branch : Andhra Bank, Vidyanagar, Hyderabad

FOR MORE DETAILS LOGINTO OUR WEBSITE : www.computersforyou.in



## ఆపిల్ సంస్థ ముందుచూపు ...

✍ రోజు రోజుకు పెరిగిపోతున్న వ్యర్థాలతో గాలి,నీరు, భూమి మొత్తం కలుషితం అవుతున్నాయి. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో ప్రకృతి విపరీతంగా కలుషితం అవుతుందంటూ పర్యావరణ వేత్తలు గగ్గోలు పెడుతున్నారు. వాడేసిన ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లతో ఎలక్ట్రానిక్ వ్యర్థాలు విపరీతంగా పెరిగి భూ వినాశనం తప్పేటట్లు లేదు. వీటిని రీ సైక్లింగ్ చేయకపోతే రానున్న కాలంలో పెనువినాశనం తప్పదని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ దశలో ఆపిల్ కంపెని ఓ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

వాడేసిన వ్యర్థాలు తగిన విధంగా రీసైకిల్ చేయకపోతే భూమి, గాలి, నీరు మరింత కలుషితమవుతుందని ఆందోళన చెందుతున్న వారందరికీ ఇదో శుభవార్తే.

ఈ సమస్యకు ఓ రోబోతో చెక్ చెప్పేందుకు సిద్ధమవుతోంది. ఫొటోలో కనిపిస్తున్నది ఆ రోబోనే. పేరు లియాం.

స్టోర్స్‌లోకి తిరిగి వచ్చిన ఐఫోన్లను ఏ భాగానికి ఆ భాగాన్ని విడదీసి అవసరమైన వాటిని మళ్లీ వాడుకునేందుకు, సులువుగా రీసైకిల్ చేసేందుకు దీన్ని వాడుకోవాలని ఆపిల్ నిర్ణయించింది. మొత్తం 29 రోబో ప్లాట్‌ఫామ్స్ ఉన్న లియామ్ ఏక కాలంలో 40 వరకూ ఐఫోన్లను రీసైకిల్ చేయగలదు.

స్క్రూలను విడదీయడం మొదలుకొని, ఫోన్ బ్యాటరీల్లోని రసాయనాలను వేరు చేయడం వరకూ... అన్ని కఠినమైన, సంక్లిష్టమైన పనులు చేపట్టేందుకు ఇందులో ఏర్పాట్లు ఉన్నాయి.

## దుమ్ములేపుతున్న 'మేడ్ ఇన్ ఇండియా' యాప్స్

✍ సరిగ్గా అరచేతిలో ఇమిడిపోతోన్న స్మార్ట్‌ఫోన్‌లు ప్రపంచాన్నే మన ముంగిటకు తెస్తున్నాయి. స్మార్ట్‌ఫోన్‌లకు బంధువుల్లా రోజురోజుకు పుట్టుకొస్తోన్న మొబైల్ యాప్స్ మానవ జీవితాలను మరింత సుఖమయం చేసేస్తున్నాయి. గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉన్న పలు యాప్స్ ఉపయుక్తమైన సమచారంతో కనువిందు చేస్తున్నాయి.

గూగుల్ ప్లే స్టోర్‌లో అనేక ఇండియన్ యాప్స్ అందుబాటులో ఉన్నాయి. వీటిలో కొన్ని యాప్స్‌కు నెటిజనులు బ్రహ్మరథం పడుతున్నారు. లక్షల సంఖ్యలో డౌన్‌లోడ్‌లతో దూసుకుపోతున్న పలు ముఖ్య యాప్స్‌ను ఇప్పుడు చూద్దాం...

Flipkart ... భారత్ ఈ-కామర్స్ విభాగంలో రారాజుగా గుర్తింపు తెచ్చుకున్న ఫ్లిప్‌కార్ట్ 60శాతం వరకు మార్కెట్ వాటాను చేజిక్కించుకుంది. యువ పారిశ్రామికవేత్తలకు స్ఫూర్తిగా నిలిచిన ఈ యాప్‌ను 2007లో ప్రారంభించారు.

Paytm ... మొబైల్ రీఛార్జ్ ఇంకా మొబైల్ వాలెట్ విభాగంలో ఈ యాప్ ప్రముఖ స్థానంలో కొనసాగుతోంది.ఈ యాప్ ద్వారా మొబైల్ రీచార్జ్ లతో పాటు యుటిలిటీ బిల్స్ ను కూడా చెల్లించవచ్చు.

Hike... ఈ మెసెంజర్ యాప్‌ను భారతీ సంస్థ అభివృద్ధి చేసింది. ఈ యాప్‌కు లక్షల సంఖ్యలో యూజర్లు ఉన్నారు.

Zomato ... ఆహార ప్రియులను ఎంతగానో మెప్పించిన యాప్. ఈ యాప్ ద్వారా దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ రెస్టారెంట్స్‌కు సంబంధించిన రేటింగ్స్ ఇంకా రివ్యూలను పొందవచ్చు. ఆహారాన్ని సైతం ఆర్డర్ చేయవచ్చు.

Dailyhunt ... ఈ యాప్ ద్వారా న్యూస్, ఈ-బుక్స్ ఇంకా మేగజైన్స్‌కు సంబంధించిన వార్తలను పొందవచ్చు.

Gaana.com ... భారతదేశపు అత్యుత్తమ మ్యూజిక్ స్ట్రీమింగ్ వెబ్‌సైట్‌లలో గానా యాప్ ఒకటి. దేశవ్యాప్తంగా ఈ యాప్‌ను వినియోగించుకునే వారి సంఖ్య లక్షల్లోఉంది.

Hungama ... వినోద రంగాన్ని శాసిస్తోన్న భారతదేశపు యాప్స్‌లో హంగామా.కామ్ ఒకటి. ఈ యాప్ ద్వారా మ్యూజిక్ వీడియోలతో పాటు సినిమాలను కావల్సిన భాషలో పొందవచ్చు.

Ola cabs... భారతదేశపు అత్యుత్తమ క్యాబ్ రెంటల్ యాప్స్ లో ఓలా క్యాబ్స్ యాప్ ఒకటి.

Mobikwik ... మొబైల్ రీఛార్జ్ ఇంకా మొబైల్ వాలెట్ విభాగంలో ఈ యాప్ కీలక పాత్ర పోషిస్తోంది. దేశవ్యాప్తంగా ఈ యాప్ ను వినియోగించుకునే వారి సంఖ్య లక్షల్లోఉంది.





## స్మార్ట్‌ఫోన్ ప్రయోగాలకు పుట్టిల్లు

✍ వైపర్ స్మార్ట్‌కీ టెక్నాలజీ ... కొంత మందికి తాళాలను పోగొట్టుకోవటం అలవాటు. ఇలాంటి వారి కోసం వైపర్ స్మార్ట్‌కీ అనే ప్రత్యేకమైన టెక్నాలజీ స్మార్ట్‌ఫోన్ అనుసంధానంతో కూడిన కార్ కీ వ్యవస్థను అందిస్తోంది. ఈ టెక్నాలజీ మీ ఫోన్ లో ఎనేబుల్ చేసుకున్నట్లయితే తాళం సహాయం లేకుండా మీ కారును లాక్ లేదా అన్‌లాక్ చేయవచ్చు.

మీ లివింగ్ రూమ్‌లోని లైట్‌లను ఫోన్‌తో ఆపరేట్ చేయండి ... క్రీస్ కనెక్టెడ్ ఎల్ఈడి లైట్‌బుల్బ్ సిస్టంను ప్రత్యేకమైన యాప్ ద్వారా మీ ఫోన్‌కు అనసంధానించుకుని మీ లివింగ్ రూమ్‌లోని లైట్‌లను ఫోన్‌తో ఆపరేట్ చేసుకోవచ్చు.

మీ హార్ట్‌రేట్‌ను మానిటర్ చేసుకోవచ్చు ... ముందుగా గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉన్న Instant Heart Rate యాప్‌ను మీ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోండి. యాప్ సక్సెస్‌ఫుల్‌గా ఇన్‌స్టాల్ అయిన తరువాత ఫోన్ కెమెరా లెన్స్ 10 సెకన్ల పాటు మీ ఫింగర్ టిప్‌ను ఉంచినట్లయితే మీ హార్ట్‌రేట్ వెల్లడవుతుంది.

Hudway ... మీరు చీకట్లో లేదా వర్షంలో ఇబ్బందికరంగా డ్రైవ్ చేస్తున్నారా..? అయితే Hudway అనే యాప్‌ను మీ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోండి. యాప్ సక్సెస్‌ఫుల్‌గా ఫోన్‌లో ఇన్‌స్టాల్ అయిన తరువాత తరువాత మీరు చేరుకోవల్సిన గమ్యస్థానాన్ని యాప్‌లో ఎంటర్ చేసి కారు డాష్ బోర్డ్ పై ఉంచండి. ఇప్పుడు మీ ఫోన్‌లో ఆగ్మెంటెడ్ రియాలిటీ మ్యాప్ కనిపిస్తుంది. ఈ మ్యాప్ సహాయంతో మీ క్లిష్టతరమైన ప్రయాణాన్ని మరింత సుఖవంతం చేసుకోవచ్చు.

ట్రిగ్నోమెంటరీ యాప్స్ మీ స్మార్ట్‌ఫోన్ కెమెరా లెన్స్ ద్వారా వివిధ వస్తువులకు సంబంధించి పొడవు, దూరం, వెడల్పులను లెక్కించేందుకు అనేక ట్రిగ్నోమెంటరీ యాప్స్ మార్కెట్లో సిద్ధంగా ఉన్నాయి.

రిమోట్ కంట్రోలర్ మీ స్మార్ట్‌ఫోన్‌ను రిమోట్ కంట్రోల్‌లా మార్చేందుకు అనేక ఐఆర్ యాప్స్ మార్కెట్లో సిద్ధంగా ఉన్నాయి. వీటిని ఇన్‌స్టాల్ చేసుకోవటం ద్వారా మీ ఫోన్‌ను టీవీ రిమోట్ కంట్రోలర్‌లా ఉపయోగించుకోవచ్చు.

మీ ఫోన్ కెమెరాను సైన్స్ ఫిక్షన్ థర్మల్ కెమెరాలా..?

మీ ఫోన్ కెమెరాను సైన్స్ ఫిక్షన్ కెమరాలా మార్చేసేందుకు Seek Thermal అనే యాప్ సిద్ధంగా ఉంది. ఈ యాప్‌ను మీ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవటం ద్వారా థర్మల్ ఇమేజెస్‌ను మీరు పొందవచ్చు. ఈ యాప్ ద్వారా మీరు తీసే స్నాప్‌షాట్‌లో సంబంధిత ప్రదేశానికి సంబంధించి వాతావరణ పరిస్థితులను తెలుసుకోవచ్చు.

స్క్వేర్ రిజిస్టర్... స్క్వేర్ సంస్థ అందుబాటులో తీసుకువచ్చిన స్క్వేర్ రిజిస్టర్ అనే సరికొత్త స్వైప్ గాడ్జెట్ స్మార్ట్‌ఫోన్ చెల్లింపులను మరింత సౌకర్యవంతం చేసేసింది. ఈ పోర్టబుల్ గాడ్జెట్‌ను స్మార్ట్‌ఫోన్‌కు అనుసంధానించినట్లయితే స్వైప్ మెషీన్‌లా మారిపోతుంది. తద్వారా ఎక్కడినుంచైనా క్రెడిట్, డెబిట్ కార్డ్ చెల్లింపులను చేపట్టవచ్చు.

స్మార్ట్‌బేబీ మానిటర్‌ను ... మీ స్మార్ట్‌ఫోన్‌కు అనుసంధానం చేసుకోవటం ద్వారా లైవ్ స్ట్రీమింగ్ ఆడియో ఇంకా వీడియో ద్వారా మీ చిన్నారులను పర్యవేక్షించుకోవచ్చు.

పెట్‌ఫీడ్ ... అనే స్మార్ట్‌ఫోన్ యాప్ మీ పెంపుడు జంతువుకు సంబంధించి ఆహారపు అలవాట్లను పర్యవేక్షిస్తుంది.

## వెబ్‌సైట్ & యాప్ ..

### Daily Deals on Online Shopping

మీకు ఆన్‌లైన్ షాపింగ్ హ్యాబిట్ లాగ మారిపోయిందా? అయితే ఏ రోజు, ఏ వెబ్ సైటు ఏమి డీల్స్ పెట్టిందా అనే దానిపై సింపుల్ గా ఈ అప్లికేషన్ లో తెలుసుకోవచ్చు. ప్రతీ వెబ్ సైటు ను ఓపెన్ చేసి ఎక్కడ డీల్స్ ఉన్నాయా అని వెతుకుతూ టైమ్ ని వృధా చేయకుండా ఈ అప్లికేషన్ ను రోజు చూసుకుంటే చాలు. ఇది ఇంటర్నెట్ లో ఎక్కడ ఏ ఆఫర్స్, డీల్స్ ఉన్నా చూపిస్తుంది.

### Indian rail train info hotels

పేరు చుస్తే దీని యూసేజ్ ఏంటో అర్థమవుతుంది. అయితే దీని ప్రత్యేకత ఏంటంటే దానికి కావలిసిన సమాచారాన్ని ఆప్ లో ఇస్తే మీరూ ట్రెయిన్ లో ప్రయాణం చేస్తుండగా మీ స్టేషన్ వచ్చే కొన్ని క్షణాలు ముందు మిమ్మల్ని అలారం తో లేపుతుంది. అంతే కాదు లైవ్ ట్రెయిన్ స్టేటస్, బెర్త్ ఎవైలబిలిటి మరియు సీట్ నంబర్ అమరిక చూపించడం దీని హై లైట్స్.






✍ కంప్యూటర్స్ ల్యాప్‌టాప్స్ .. వేటిని ఉపయోగిస్తున్నా కూడా కొన్ని రకాల షార్ట్‌కట్స్ & టిప్స్ అనేవి తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఇటువంటి షార్ట్‌కట్స్ & టిప్స్ ద్వారా మనం పలు రకాల పనులను చాలా సులువుగా, వేగంగా పూర్తి చేయగలం. నార్మల్‌గా ప్రతి ఒక్కరికి తెలిసిన షార్ట్‌కట్స్ & టిప్స్, టెక్నిక్స్ కాకుండా కొన్ని రకాల ప్రత్యేకమైన వాటి గురించి ఈ మాసం తెలుసుకుందాం. మొత్తం ముఖ్యమైన 51 రకాల టిప్స్ & షార్ట్‌కట్స్ గురించి తెలుసుకుందాం.

# బెస్ట్ టిప్స్ , ట్రిక్స్ & షార్ట్‌కట్స్

**1. పబ్లిక్ వై-ఫై వాడుతున్నారా..? తస్మాత్ జాగ్రత్త..!**

మనలో చాలా మంది పబ్లిక్ వై-ఫై పట్ల ఆసక్తి చూపుతుంటారు. ఎందుకుంటే ఇక్కడ ఇంటర్నెట్ ఉచితం కాబట్టి. షాపింగ్ మాల్స్, కాఫీ షాప్స్, ఎయిర్ పోర్ట్స్, రైల్వే స్టేషన్స్ ఇలా అనేక ప్రాంతాల్లో ఉచిత వై-ఫై హాట్ స్పాట్ లు అందుబాటులో ఉన్నాయి. పబ్లిక్ వై-ఫై ద్వారా ఉచిత ఇంటర్నెట్ ను యాక్సెస్ చేసుకునే అవకాశం ఉన్నప్పటికి సెక్యూరిటీ రిస్క్ మాత్రం చాలానే ఉన్నాయి. పబ్లిక్ వై-ఫైను వినియోగించటం వల్ల కొన్ని సందర్భాల్లో మీ వ్యక్తిగత డేటా హ్యాక్ అయ్యే ప్రమాదం కూడా లేకపోలేదు. పబ్లిక్ వై-ఫై హాట్ స్పాట్ లకు మీ స్మార్ట్ ఫోన్ లేదా ల్యాప్ టాప్ కనెక్ట్ చేసినపుడు కొన్ని జాగ్రత్తలను పాటించటం ద్వారా సేఫ్ జోన్‌లో ఉండొచ్చు...

పబ్లిక్ వై-ఫైతో కనెక్ట్ అయి ఉన్నపుడు ఆన్ లైన్ బ్యాంకింగ్, షాపింగ్ వంటి లావాదేవీలను నిర్వహించటం ఏ మాత్రం శ్రేయస్కరం కాదు. ఈ విధమైన లావాదేవీలను నిర్వహించుకునేందుకు హెూమ్ లేదా వర్క్ ప్లేస్ నెట్ వర్క్ ను ఉపయోగించుకోండి. మార్గమధ్యంలో ఆన్ లైన్ బ్యాంకింగ్ సేవలను వినయోగించుకోవల్సి వస్తే పబ్లిక్ వై-ఫైకు బదులుగా మొబైల్ డేటాను ఉపయోగించుకోండి.

వై-ఫై కంటే మొబైల్ డేటానే ఫాస్ట్ మీ స్మార్ట్ ఫోన్ లోని 3జి నెట్ వర్క్ కంటే వేగవంతమైన ఇంటర్నెట్ ను పబ్లిక్ వై-ఫై లు అందించగలవు. అయితే, మీ డివైస్ కు వై-ఫై రౌటర్ కు దూరం పెరిగే కొద్ది కనెక్టువిటీ వేగం మందగిస్తుంది. తాజాగా మొబైల్ ఫోన్ ల కోసం అందుబాటులోకి వచ్చిన 4జీ కనెక్టువిటీ 3జీ, వై-ఫై హాట్ స్పాట్ లతో పోలిస్తే వేగవంతమైన ఇంటర్నెట్ ను కనెక్టువిటీని ఆఫర్ చేస్తోంది.

**2. మీ డివైస్ లో ఏ చిన్న సెక్యూరిటీ లోపమున్నా..?**

మీరు వినియోగించే స్మార్ట్ ఫోన్ లేదా ల్యాప్‌టాప్ లో ఏ చిన్న సెక్యూరిటీ లోపమున్నా మీ డివైస్ హ్యాకర్లకు అందుబాటులో ఉన్నట్లే. మీ విండోస్ పీసీలో ఫైర్ వాల్ ను తప్పనిసరిగా ఎనేబుల్ చేసి ఉంచాలి. అలానే, మీ స్మార్ట్ ఫోన్ లో యాంటీ వైరస్ యాప్ ను తప్పనిసరిగా ఇన్ స్టాల్ చేయాలి. తరచూ లేటెస్ట్ ఓఎస్ అప్ డేట్ లను పొందటం ద్వారా కూడా సెక్యూరిటీ సమస్యల నుంచి బయటపడవచ్చు

**3. అత్యవసరమయితేనే పబ్లిక్ వై-ఫైను వాడుకోండి..?**

కొన్ని పబ్లిక్ వై-ఫైల వద్ద పాస్‌వర్డ్ అస్తవ్యస్తంగా ఉండటం కారణంగా మీ డేటాను హ్యాకర్లు సులువుగా దొంగిలించేందుకు ఆస్కారం ఉంది. కాబట్టి, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే పబ్లిక్ వై-ఫైను ఎంపిక చేసుకోండి.

బ్లిక్ వై-ఫైల వద్ద ఏ విధమైన సాఫ్ట్ వేర్ లను ఇన్స్ స్టాల్ చేసుకోవద్దు. ఈ చర్య మీ వ్యక్తిగత డేటాకే ప్రమాదం కావొచ్చు. కొన్ని పబ్లిక్ వై-ఫై కేంద్రాల సాఫ్ట్ వేర్ అప్ డేట్ ల ముసుగులో మాల్వేర్లతో కూడిన ప్రోగ్రామ్ లను మీ డివైస్‌ల్లోకి జొప్పించి మీ డేటాను దొంగిలించే ఆస్కారం కూడా ఉంది. కాబట్టి పబ్లిక్ వై-ఫైల వద్ద ఏ విధమైన సాఫ్ట్‌వేర్ లను ఇన్స్ స్టాల్ చేసుకోకండి.

**4. డౌన్‌లోడ్ ఇబ్బందులు ఉన్నాయా...**

సమాచార సేకరణలో భాగంగా నేటి తరం యువత దాదాపు ఇంటర్నెట్ పైనే ఆధారపడుతోంది. హైస్పీడ్ ఇంటర్నెట్ పుణ్యమా అంటూ నిమిషాల వ్యవధిలోనే పేజీల కొద్ది డేటాను డౌన్‌లోడ్ చేసుకుగలుగుతున్నాం. అయితే.. పలు సందర్భాల్లో డౌన్‌లోడింగ్ వేగం మందగిస్తుంటుంది. దీనికి కారణం లోస్పీడ్

ఇంటర్నెట్ అయినా కావొచ్చు లేదా యూజర్ అవగాహన లోపం చేతనైనా కావొచ్చు. డౌన్‌లోడింగ్ వేగాన్ని పెంచేకునేందుకు పలు సూచనలు ... ఎప్పటికప్పుడు ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్ (ఐఎస్‌పీ)ని సంప్రదించి ఇంటర్నెట్ కనెక్షన్‌ను అప్‌గ్రేడ్ చేసుకోవాలి. డౌన్‌లోడింగ్ సమయంలో డెస్క్‌టాప్ పై తెరిచి ఉంచిన అప్లికేషన్‌లను క్లోజ్ చెయ్యటం మంచిది. అన్ని ఫైళ్లు ఒకేసారి కాకుండా ముఖ్యమైన వాటిని ముందుగా డౌన్‌లోడ్ చేసుకోవాలి. డేటా డౌన్‌లోడింగ్ విషయంలో సమయ పాలన అవసరం. సంబంధిత ఫైల్‌ను అందరూ ఒకేసారి డౌన్‌లోడ్ చెయ్యటం ప్రారంభిస్తే లోడింగ్ ప్రక్రియ ఆలస్యమయ్యే అవకాశముంది. డౌన్‌లోడ్ ఇన్‌స్టాలర్ అనే అప్లికేషన్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని ట్రై చేసి చూడండి. డౌన్‌లోడ్‌ను తెలిసిన వెబ్‌సైట్ నుంచే చేయండి. గూగుల్ సెర్చింగ్ ద్వారా డౌన్‌లోడ్ చేసే వారు పలు రకాల జాగ్రత్తలు తీసుకోవాలి. అనేక రకాల వెబ్‌సైట్స్ మీకు కావాల్సింది ఇక్కడ డౌన్‌లోడ్ చేసుకొండి .. అని అంటూ ఉంటాయి. అయితే వీటి ద్వారా స్పామ్ లేదా అనసరమైన ఇతర సాఫ్ట్‌వేర్స్ డౌన్‌లోడ్ కావడం జరుగుతూ ఉంటుంది .. కావున కాస్త జాగ్రత్తగా వ్యవహరించాలి.

## విండోస్ 7 & 8 కీబోర్డ్ షార్ట్‌కట్‌లు

డెస్క్‌టాప్ & ల్యాప్‌టాప్‌లలో విండోస్ 7 లేదా విండోస్8 ఆపరేటింగ్ సిస్టమ్‌నే అత్యదికంగా ఉపయోగిస్తున్నారు.ఈ ఓఎస్‌లకు సంబందించిన ముఖ్యమైన షార్ట్‌కట్స్ గురించి ..

5. డెస్క్‌టాప్ పైకి ప్రవేశించేందుకు స్క్రీన్ పై అనేక విండోస్ అప్లికేషన్‌లు ఓపెన్ చేసి ఉన్నప్పటికి డెస్క్‌టాప్ మీదకు వచ్చేందుకు విండోస్ కీ + బీ (windows key + b) బటన్‌ను ప్రెస్ చేస్తే సరిపోతుంది.

6. విండోలను మినిమైజ్ చేసేందుకు డెస్క్‌టాప్ పై ఓపెన్ చేసిన విండోలను మినిమైజ్ చేసేందుకు విండోస్ కీ + డీ (windows key + D) బటన్‌ను ప్రెస్ చేస్తే సరిపోతుంది.

7. డెస్క్‌టాప్ పై మై కంప్యూటర్‌ను ఓపెన్ చేసేందుకు విండోస్ కీ + ఇ (windows key + E) బటన్‌ను ప్రెస్ చేస్తే సరిపోతుంది.

8. డెస్క్‌టాప్ పై షేర్ సెట్టింగ్స్‌ను ఓపెన్ చేసేందుకు విండోస్ కీ + హెచ్ (windows key + H) బటన్‌ను ప్రెస్ చేస్తే సరిపోతుంది.

9. ఓపెన్ చేసి ఉన్న అప్లికేషన్ సెట్టింగ్స్‌ను వీక్షించేందుకు విండోస్ కీ + ఐ (windows key + I) బటన్‌ను ప్రెస్ చేస్తే సరిపోతుంది. డెస్క్‌టాప్‌ను లాక్ చేసేందుకు విండోస్ కీ + ఎల్ (windows key + L) బటన్‌ను ప్రెస్ చేస్తే సరిపోతుంది.
ఎంపిక చేసుకున్న విండోను మ్యాక్సిమైజ్ చేసేందుకు
విండోస్ కీ + షిఫ్ట్ + ఎమ్ (windows key + Shift+ M) బటన్‌ను ప్రెస్ చేస్తే సరిపోతుంది.

10. విండోస్ యాక్సెస్ సెంటర్‌ను ఓపెన్ చేసేందుకు విండోస్ యాక్సెస్ సెంటర్‌ను ఓపెన్ చేసేందుకు విండోస్ కీ + యూ (windows key + U) బటన్‌ను ప్రెస్ చేస్తే సరిపోతుంది. క్రంటోల్ ప్యానల్‌లోని ఎడ్మినిస్ట్రేటివ్ సెట్టింగ్స్ కోసం విండోస్ కీ + ఎక్స్ (windows key + X) బటన్ ను ప్రెస్ చేస్తే సరిపోతుంది.

11. గూగుల్ క్రోమ్ బ్రౌజర్ వేగం పెరగాలంటే..?

వేగవంతమైన వెబ్ బ్రౌజర్‌లలో గూగుల్ క్రోమ్ ఒకటి. బోలెడన్ని సదుపాయాలు ఈ బ్రౌజర్ యాప్‌లో ఉన్నాయి. అనవసరమైన ప్లగిన్స్‌ను డిసేబుల్ చేయటం ద్వారా బ్రౌజర్ వేగాన్ని పెంచుకోవచ్చు. ప్లగిన్స్ కూడా ఇంచుమించుగా ఎక్స్‌టెన్షన్స్ మాదిరగానే ఉంటాయి. ఇవి మీ బ్రౌజర్ పనితీరును అదనంగా పెంచటంలో తోడ్పడతాయి. అయితే అవసరం లేని ప్లగిన్స్‌ను డిసేబుల్ చేయటం ద్వారా బ్రౌజర్ వేగాన్ని పెంచుకోవచ్చు.

12. ప్లగిన్స్‌ను డిసేబుల్ చేయాలంటే..? - ముందు క్రోమ్ లొకేషన్ బార్‌లో chrome://plugins అని టైప్ చేయండి. ఇప్పుడు మీ బ్రౌజర్‌తో అనుసంధానమైన ప్లగిన్స్ మీకు కనిపిస్తాయి. వీటిలో మీరు డిసేబుల్ చేయాలనుకంటున్న plugins పై అన్ టిక్ చేసినట్లయితే ప్లగ్ఇన్స్ డిసేబుల్ కాబడతాయి.
అవసరం లేని ఎక్స్‌టెన్షన్‌లను డిసేబుల్ చేయటం ద్వారా బ్రౌజర్ వేగాన్ని పెంచుకోవచ్చు. ముందు క్రోమ్ లొకేషన్ బార్ లో chrome://extensions అని టైప్ చేయండి. ఇప్పుడు మీరు క్రోమ్ Options > More tools > Extensionsలోకి వెళతారు. ఇక్కడ మీరు డిసేబుల్ చేయాలనుకంటున్న ఎక్స్‌టెన్షన్‌ల పై అన్ టిక్ చేసినట్లయితే ఎక్స్‌టెన్షన్స్ డిసేబుల్ కాబడతాయి.

13. పనికిరాని వెబ్ యాప్స్‌ను తొలగించటం ద్వారా బ్రౌజర్ వేగాన్ని పెంచుకోవచ్చు. గూగుల్ క్రోమ్ బ్రౌజర్ ఒక వెబ్ బ్రౌజర్ మాత్రమే కాదు, వెబ్ యాప్స్‌కు అప్లికేషన్ ప్లాట్‌ఫామ్ కూడా. లోకల్‌గా ఇన్‌స్టాల్ చేసిన HTML5, CSS, JavaScript యాప్స్‌తో కూడా ఈ బ్రౌజర్‌ను రన్ చేసుకోవచ్చు. మీ బ్రౌజర్‌లో అవసరం లేని వెబ్ యాప్స్‌ను తొలగించటం ద్వారా బ్రౌజర్ వేగాన్ని పెంచుకోవచ్చు. ముందు క్రోమ్ లొకేషన్ బార్‌లో chrome://apps అని టైప్ చేయండి. ఇప్పుడు మీ బ్రౌజర్‌తో అనుసంధానమైన వెబ్ యాప్స్ మీకు కనిపిస్తాయి. వీటిలో మీరు డిసేబుల్ చేయాలనుకంటున్న యాప్ పై రైట్ క్లిక్ చేసి Remove from Chrome ఆప్షన్‌ను సెలక్ట్ చేసుకోండి. యాప్స్ రిమూవ్ కాబడతాయి.

14. Enable Prefetch Resources ... ప్రీఫెట్జ్ రిసోర్సులను ఎనేబుల్ చేసుకున్నట్లయితే.. గూగుల్ క్రోమ్ బ్రౌజర్ అనేకమైన ఇంటెలిజెంట్ ఫీచర్లతో వస్తోంది. వీటిలో నెట్‌వర్క్ ప్రెడిక్షన్, స్పెల్లింగ్ కరెక్షన్, రిసోర్స్ ప్రీలోడర్ వంటి ఫీచర్లు ఆకట్టుకుంటాయి. ఈ రిసోర్స్ ప్రీ-ఫెట్చర్ ఫీచర్లు మీ ఓపెన్ చేసే





వెబ్ పేజ్ లేదా లింక్స్‌కు సంబందించి తెలివైన సలహాలను అందిస్తాయి. వీటిని ఎనేబుల్ చేసుకోవటం ద్వారా మీ బ్రౌజర్ వినియోగం మరింత సౌకర్యవంతంగా ఉంటుంది. ప్రీఫెట్జ్ రిసోర్సులను ఎనేబుల్ చేసుకోవాలంటే..? క్రోమ్ ఆప్షన్స్ లోని Settings > Show advanced settings లోకి వెళ్లండి Prefetch resources to load pages more quickly ఆప్షన్‌ను చెక్ చేయండి.

15. వెబ్ బ్రౌజర్‌లో Adware వైరస్‌లను లేపేయండి.

మన కంప్యూటర్‌లో రోజూ రక రకాల సాఫ్ట్‌వేర్‌లను డౌన్‌లోడ్ చేస్తుంటాం. అయితే, సాఫ్ట్‌వేర్‌ల డౌన్‌లోడ్ చేసే విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి వుంది. కొన్ని సాఫ్ట్‌వేర్‌లను డౌన్‌లోడ్ లేదా ఇన్ స్టాల్ చేసే సమయంలో adware వైరస్‌లు బ్రౌజరులోకి ప్రవేశించి, ఏ వెబ్‌సైట్ బ్రౌజరులో open చేసినా కంపెనీ సంబంధించిన Ads బ్రౌజరులో కన్పిస్తూ చికాకు తెప్పిస్తూ వుంటాయి. యాడ్‌వేర్‌ను సిస్టమ్‌లోకి రాకుండా యాడ్‌బ్లాక్ వంటి సాఫ్ట్‌వేర్స్‌ను ఉపయోగించాల్సి ఉంటుంది.

16. సాధారణ ఉపయోగించే కీబోర్డ్ షార్ట్‌కట్స్ ... రెగ్యులర్ మనం అనేక కీబోర్డ్ షార్ట్‌కట్స్‌ను ఉపయోగిస్తూ ఉంటాం. కాపీ, పేస్ట్, సేవ్, ప్రింట్, ఫైల్ ఓపెన్ చేయడం, క్లోజ్ చేయడం (ctrl-c, ctrl-v, ctrl-s, crtl-p, ctrl-n, ctrl-o) ... ఇలాంటి పలు అవసరాలకు పలు షార్ట్‌కట్ కీస్ ఉన్నాయి. వీటిని అన్నింటినీ కూడా యూనివర్సల్ కీస్ అని పిలుస్తారు. ఇవన్నీ కూడా మీకు తెలిసినవే. కానీ వీటిని ఉపయోగించే వారు కూడా చాలా తక్కువే. ఎక్కువ శాతం మౌస్‌పైనే అలాగే మెనూబార్‌పైనే అదారపడి కంప్యూటర్‌ను ఉపయోగిస్తుంటారు. ప్రత్యేకంగా ఉపయోగపడే అనేక కీస్ ఉన్నాయి. వీటి ద్వారా పలు ఉపయోగాలు ఉన్నాయి. ఇటువంటి కీబోర్డ్ షార్ట్‌కట్స్ గురించి కూడా తెలుసుకుందాం.

17. Shift, ctrl, win, alt .. వంటి పలు కీస్ ప్రత్యేకంగా ఉపయోగపడతాయి. వీటి ద్వారా పలు రకాల పనులను మనం పూర్తి చేయగలం. ఉదాహరణకు shift కీని ఉపయోగించడం ద్వారా పలు పనులను వేరే విధంగా కూడా చేయగలం.

ఉదాహరణకు space కీని ప్రెస్ చేయడం ద్వారా వెబ్ పేజీ లేదా డాక్యుమెంట్‌లో కిందకి మనం జంప్ అవుతూ ఉంటాం. shift + space ని ఉపయోగించడం ద్వారా పేజీలో ముందుకు మనం జంప్ అవుతూ ఉంటాం.

18. యూనివర్సల్‌గా ఉపయోగించే కీస్ పైన చెప్పుకున్నవే కాకుండా ఇంకా ఫైల్‌లో undo చేయడానికి ctrl + z , redo చేయడానికి ctrl + y వంటి కీస్‌ను ఉపయోగిస్తారు. అలాగే యారో కీస్ ద్వారా డాక్యుమెంట్‌లో అవసరాన్ని బట్టి ఉపయోగిస్తుంటాం.

19. Snap Windows

You can snap windows to either side of your screen (an Aero feature left in Windows 8) for dual-pane working; using WIN + . (Period) snaps the current App to the right side of the screen and WIN + SHIFT + . (Period) throws it to the left.

20. విండోస్ 8 లో Win + x కీస్ ద్వారా విండోస్ టూల్స్ కన్పిస్తూ ఉంటాయి. విండోస్ 7 లో ఇలా మెను మాదిరిగా రావు. విండోస్ 7లో అయితే Win + x కీస్‌ను ప్రెస్ చేయడం ద్వారా విండోస్ మెబిలిటీ సెంటర్ ఓపెన్ అవుతుంది. ఇందులో పలు రకాల టూల్స్ మనకు కన్పిస్తూ ఉంటాయి.

21. All Browsers

Whether you're surfing with Chrome, Firefox, Opera, or even good old Internet Explorer, these shortcuts will get you around with less clicks.

Switch and Open Tabs

CTRL + 1-8 will switch instantly to that numbered tab, just like WIN + 1-0 switches to programs on the taskbar. Also, CTRL + 9 jumps to the last tab even if you have way too many tabs open.

CTRL + T will open a new tab; in combination with powerful browser omniboxes, you can instantly start typing a search term after using this shortcut.

If you need to re-open a tab you just closed (this probably happens on a daily basis), CTRL + SHIFT + T makes it reappear in a flash.

22. ఏదేని విండోను క్లోజ్ చేయాలంటే Alt + f4 కీస్‌ను ఉపయోగించాలి. ctrl + f4 అనేది కరెంట్ టాబ్‌ను క్లోజ్ చేయడానికి ఉపయోగపడుతుంది. ctrl + w ట్యాబ్‌ను క్లోజ్ చేస్తుంది.

23. alt + tab కీస్‌ను ఉపయోగించడం ద్వారా వేగంగా ఓపెన్ చేసి ఉన్న ట్యాబ్స్ లేదా విండోల మద్య మారుతూ ఉండవచ్చు. alt కీని ప్రెస్ చేయడం ద్వారా ఓపెన్ చేసి ఉన్న మొత్తం విండోలు కన్పిస్తూ ఉంటాయి.

Win + Tab కీస్‌ను ప్రెస్ చేయడం ద్వారా కింద పటంలో చూపిన విదంగా ఓపెన్ అయి ఉన్న విండోలు ఫ్యాన్సీలో కన్పిస్తూ ఉంటాయి.

24.Browsing Shortcut keys..

Go Back and Forth, Refresh, and Stop Loading Instead of using your browser's back and forward buttons, ALT + LEFT will go back, and ALT + RIGHT goes forward if applicable. For as often as you navigate pages, this is definitely one worth getting into the habit of using. When you need to quickly refresh a web page for various reasons, F5 will do it for you. To override the browser's cache and fully reload the page if it's being finicky, use CTRL + F5. If you want

to stop a page from loading, ESC will cease the page's activities.

### 25. Navigate Menus

Use a few shortcuts to jump to the sub-menus of your browser. CTRL + H opens the history, CTRL + J will bring you to your downloads, CTRL + D adds the current site to your bookmarks, and CTRL + SHIFT + DEL opens the prompt to clear the browsing history.

26. అనేక షార్ట్‌కట్ కీస్ ... ప్రతి అప్లికేషన్‌లోను అనేక షార్ట్‌కట్ కీస్ ఉంటాయి. కొన్నింటికి మాత్రం షార్ట్‌కట్స్‌ను ఉపయోగించడం ద్వారానే పనులు వేగంగా అవుతాయి. బ్రౌజర్స్‌లోను, సోషల్ మీడియాలోను, అప్లికేషన్ సాఫ్ట్‌వేర్స్‌లోను (పోటోషాప్, కోరల్‌డ్రా, ఆఫీస్ అప్లికేషన్స్ .. వంటివి) షార్ట్‌కట్ కీస్‌ను ఉపయోగించడం ద్వారా పనులు వేగంగా పూర్తవుతాయి. అలాగే విండోస్ ఓఎస్‌లోను కూడా అనేక పనులను చాలా సులువుగా షార్ట్‌కట్స్‌ను ఉపయోగించడం ద్వారా చేయగలం. మనం కొన్ని రకాల పనులు ఎలా చేయాలి అని వెతుకుతూ ఉంటాం... ఇటువంటి వాటికి కూడా షార్ట్‌కట్ కీస్ ఉన్నాయి. షార్ట్‌కట్ కీస్‌ను గూగుల్ ద్వారా కూడా సెర్చింగ్ చేసి పొందగలరు.

27. కంప్యూటర్ నిర్వహణ పై ఇప్పుడిప్పుడే అవగాహనను ఏర్పరుచుకుంటున్న వారికి కంప్యూటర్ షట్‌డౌన్ చేసేముందు తీసుకోవల్సిన జాగ్రత్తలను నేటి ప్రత్యేక కథనంలో భాగంగా సూచిస్తున్నాం. పనిపూర్తియిన అనంతరం మీ పర్సనల్ కంప్యూటర్‌ను ఆపివేయాలనుకున్నప్పుడు ముందుగా డెస్క్‌టాప్ పై రన్ అవుతున్న ప్రోగ్రామ్‌లను క్లోజ్ చేయాలి. తరువాతి క్రమంలో డెస్క్‌టాప్ మూలన కనిపించే స్టార్ట్ బటన్ పై క్లిక్ చేయండి. వెంటనే స్టార్ట్ అప్ మెనూ ఓపెన్ అవుతుంది. స్టార్ట్‌అప్ మెనూలోని 'షట్ డౌన్'బటన్ పై క్లిక్ చేసినట్లయితే మూడు ఆప్షన్‌లతో కూడిన డయలాగ్ బాక్స్ ప్రత్యక్షమవుతుంది. వీటిలో షట్?డౌన్ బటన్ నొక్కగానే తెర బ్లాంక్ అయిపోతుంది. స్క్రీన్ పూర్తి బ్లాంక్ అయిన తరువాతనే కంప్యూటర్ షట్‌డౌన్ అయ్యిందన్న నిర్థారణకు రావాలి. కంప్యూటర్ నిర్వహణ పై ఇప్పుడిప్పుడే అవగాహనను ఏర్పరుచుకుంటున్న వారికి కంప్యూటర్ షట్‌డౌన్ చేసేముందు తీసుకోవల్సిన జాగ్రత్తలను నేటి ప్రత్యేక కథనంలో భాగంగా సూచిస్తున్నాం. పనిపూర్తియిన అనంతరం మీ పర్సనల్ కంప్యూటర్‌ను ఆపివేయాలనుకున్నప్పుడు ముందుగా డెస్క్‌టాప్ పై రన్ అవుతున్న ప్రోగ్రామ్‌లను క్లోజ్ చేయాలి. తరువాతి క్రమంలో డెస్క్‌టాప్ మూలన కనిపించే స్టార్ట్ బటన్ పై క్లిక్ చేయండి. వెంటనే స్టార్ట్ అప్ మెనూ ఓపెన్ అవుతుంది. స్టార్ట్‌అప్ మెనూలోని 'షట్ డౌన్'బటన్ పై క్లిక్ చేసినట్లయితే మూడు ఆప్షన్‌లతో కూడిన డయలాగ్ బాక్స్ ప్రత్యక్షమవుతుంది. వీటిలో షట్?డౌన్ బటన్ నొక్కగానే తెర బ్లాంక్ అయిపోతుంది. స్క్రీన్ పూర్తి బ్లాంక్ అయిన తరువాతనే కంప్యూటర్ షట్‌డౌన్ అయ్యిందన్న నిర్థారణకు రావాలి.

**ల్యాప్‌టాప్ బ్యాటరీ లైఫ్‌ను పెంచుకునేందుకు**

ల్యాప్‌టాప్ పై ముఖ్యమైన పనిని నిర్వహిస్తున్నపుడు బ్యాటరీ పవర్ కొరత కారణంగా ఆ ల్యాప్‌టాప్ స్పందించటం మానేస్తే ఆ చికాకు అంతా ఇంతా కాదు. ల్యాప్‌టాప్‌తో బయటకు



వెళుతున్న సమయంలో సదరు డివైజ్ బ్యాటరీ ఛార్జింగ్ స్థాయిని చెక్ చేసుకోవల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. పోర్టబుల్ కంప్యూటింగ్ అవసరాలను తీర్చేందుకు అందుబాటులోకి వచ్చిన ల్యాప్‌టాప్‌లకు బ్యాటరీ అనేది ఎంతో కీలకంగా మారింది. బ్యాటరీ చార్జింగ్ లేకుంటే ల్యాపీ స్పందించటం మానేస్తుంది. నేటి ప్రత్యేక శీర్షికలో భాగంగా మీ ల్యాప్‌టాప్ బ్యాటరీ లైఫ్‌ను మరింతగా పెంచుకునేందుకు అత్యుత్తమ మార్గాలను మీకు సూచిస్తున్నాం..

28. యూఎస్బీ ఆధారిత ఎక్సటర్నల్ డివైస్‌లను డిసేబుల్ చేయటం ద్వారా యూఎస్బీ ఆధారిత ఎక్సటర్నల్ డివైస్‌లను డిసేబుల్ చేయటం ల్యాప్‌టాప్‌కు జతచేసిన అన్ని యూఎస్బీ ఆధారిత ఎక్సటర్నల్ డివైస్‌లను తొలగించటం ద్వారా ల్యాపీ బ్యాటరీ లైఫ్‌ను మరింతగా పెంచుకోవచ్చు.

29. ల్యాప్‌టాప్ ఎల్‌సీడీ స్క్రీన్ బ్రైట్నెస్‌ను గరిష్టంగా తగ్గించుకోవటంతో పాటు కీబోర్డ్ సెట్టింగ్‌లను ల్యాప్‌టాప్ ఎల్‌సీడీ స్క్రీన్ బ్రైట్నెస్‌ను గరిష్టంగా తగ్గించుకోవటంతో పాటు కీబోర్డ్ సెట్టింగ్‌లను అడ్జస్ట్ చేసుకోవటం ద్వారా బ్యాటరీని ఆదా చేసుకోవచ్చు.

30. స్పీకర్లను మ్యూట్‌లో పెట్టుకోవటం, మల్టీ మీడియా సాఫ్ట్‌వేర్‌లకు దూరంగా ఉండటం ద్వారా స్పీకర్లను మ్యూట్‌లో పెట్టుకోవటం, మల్టీ మీడియా సాఫ్ట్‌వేర్‌లకు దూరంగా ఉండటం ద్వారా ల్యాపీ బ్యాటరీ సామర్థ్యాన్ని పెంచుకోవచ్చు.స్క్రీన్ సేవర్‌లను స్విచ్ ఆఫ్ చేయటం ద్వారా ల్యాపీ బ్యాటరీని ఎంతో కొంత మేర ఆదా చేసుకోవచ్చు.

31. ఒరిజినల్ అడాప్టర్‌ను మాత్రమే ఉపయోగించడం మంచిది ల్యాప్‌టాప్ బ్యాటరీని చార్జ్ చేసే క్రమంలో ఒరిజినల్ అడాప్టర్‌ను మాత్రమే ఉపయోగించడం మంచిది.

32. సీడీ, డీవీడీ డ్రైవ్‌లను సీడీ, డీవీడీ డ్రైవ్‌లను ఎప్పటికప్పుడు ఖాళీగా ఉంచటం ద్వారా ల్యాపీ బ్యాటరీ లైఫ్‌ను ఆదా చేసుకోవచ్చు. అవసరం లేని యాప్స్‌ను టర్నాఫ్ చేయటం ద్వారా అవసరం లేని యాప్స్‌ను టర్నాఫ్ చేయటం ద్వారా బ్యాటరీ శక్తిని కొంత మేర ఆదా చేసుకోవచ్చు.

33. ఈ రోజుల్లో స్మార్ట్‌ఫోన్ వాడే ప్రతి ఒక్కరూ ఏమైనా అర్జంట్ ఫైల్స్ పంపాలంటే ముందుగా అడిగేది మీకు వాట్సప్ ఉ ందా అని...వాట్సప్ అంతగా భాగమైపోయింది మనజీవితంలో. అయితే వాట్సప్ లో ఫైల్స్ కొంత పరిధి వరకే పంపగలం. మిగతా ఫైల్స్ పంపలేం. అంటే 16 ఎంబి ఉన్న ఫైల్స్ మాత్రమే వాట్సప్ లో ఇతరులకు షేర్ చేయవచ్చు. అయితే అంతకన్నా పెద్ద ఫైల్స్ షేర్ చేయాలంటే ఎలా..

# ఆన్‌లైన్ ఎర్నింగ్స్ .. 20 రకాలుగా ...



✍ ఇంటర్నెట్ ద్వారా అనేక అవకాశాలు ఉన్న మాట వాస్తవమే. అనేక మంది నేడు ఇంటర్నెట్‌ను అధారం చేసుకుని డబ్బులు సంపాదిస్తున్నారు. ఆన్‌లైన్‌లో ఉండే అవకాశాల గురించి కంప్యూటర్స్ ఫర్ యు ద్వారా క్రమం తప్పకుండా తెలియచేస్తున్నాం. ఇదే క్రమంలో ఈ మాసం కూడా పలు ఆసక్తికరమైన అంశాల గురించి వివరంగా తెలుసుకుందాం. ఆన్‌లైన్‌లో ఉన్న అవకాశాలతో పలువురి ఆన్‌లైన్ ఎంట్రెపెన్యూర్‌గా మారిపోతున్నారు. ఆన్‌లైన్‌లో మీరు కూడా సంపాదించాలంటే తప్పకుండా మీకు ఆన్‌లైన్‌లోపై పూర్తి పరిజ్ఞానం ఉండాలి. ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ గురించి తెలుసుకుంటూ ఉండాలి. అప్‌డేటెడ్‌గా ఉండాలి. ఆన్‌లైన్ ద్వారా అందుబాటులో ఉన్న 20 రకాల ఇన్‌కమ్ టెక్నిక్స్ గురించి తెలుసుకుందాం. సూక్ష్మంగా చెప్పాలంటే ఆన్‌లైన్ ద్వారా మీరు కూడా బాగా సంపాదించాలంటే ముందుగా మీ వద్ద కంప్యూటర్, నెట్ కనెక్షన్‌తో పాటు మంచి తెలివితేటలు కూడా ఉండాలి. ఆన్‌లైన్‌లో ఎదో ఒకటి చేస్తే డబ్బులు వస్తాయనేది వాస్తవం కాదు. ఈజీ మనీ ఎంత మాత్రం మంచిది కాదు. తెలివితేటలు పెట్టుబడిగా ఆన్‌లైన్‌లో డబ్బులు సంపాదించే ప్రయత్నం చేయండి. ఆన్‌లైన్ ద్వారా పదిమందికీ మీరు కూడా ఉపయోగపడేలా మారండి.

✍ ఆన్‌లైన్ ద్వారా పలు రూపాల్లో అవకాశాలు ఉన్నప్పటికీ వాటిని మీరు ఉపయోగించుకోవడంలోనే మీ సత్తా దాగి ఉంటుంది. ఇప్పటికీ బాగా వాడుకలో ఉన్న ముఖ్యమైన పద్ధతుల గురించి ఈ మాసం తెలుసుకుందాం. ఈ పద్ధతులు ఏమిటో తెలుసుకునే ముందు వాటిని ఇక్కడ లిస్ట్ చేస్తున్నాం. మీరు నిర్వహించే వెబ్‌సైట్ మొదలుకుని .. ఇతర థర్డ్‌పార్టీ వెబ్‌సైట్స్ ద్వారా డబ్బులు సంపాదించే వీలుంది.

ఆన్‌లైన్ ద్వారా ఉన్న మార్గాలను ఇక్కడ లిస్ట్ చేయడం జరిగింది. వీటిని మరింత స్పష్టంగా ఇదే వ్యాసంలో తెలుసుకుందాం. ఆన్‌లైన్‌లో ఎర్నింగ్స్ గురించి గతంలో కూడా తెలుసుకుందాం. అయితే ఈ వ్యాసాన్ని లేటెస్ట్ అప్‌డేట్స్ దృష్టిలో పెట్టుకు ఇస్తున్నాం.

1. వెబ్‌సైట్ లేదా బ్లాగ్ ఉండాలి... దానికి ప్రజాదరణ ఉండాలి.
2. న్యూస్ లెటర్స్‌ను నిర్వహించడం ద్వారా
3. యుట్యూబ్ చానల్ ద్వారా
4. మీరే సొంతంగా తయారు చేసినవాటిని అమ్మడం ద్వారా
5. ఆన్‌లైన్ స్టోర్‌ని క్రియేట్ చేసుకోవడం ద్వారా
6. బుక్స్‌ను పబ్లిష్ చేయడం ద్వారా
7. మీలో టీచింగ్ స్కిల్స్ ఉంటే
8. మీకు కోడింగ్ తెలిసి ఉంటే వాటి ద్వారా
9. ఒకరికి సహాయం చేయడం ద్వారా
10. యాప్స్, ఇతర డెవలప్‌మెంట్ ద్వారా
11. డేటా వర్క్‌ల కోసం అయితే
12. మీ మ్యూజిక్‌ను సేల్ చేయడం ద్వారా
13. అఫ్లియేట్ మార్కెటింగ్ ద్వారా
14. ఆన్‌లైన్ ట్యూషన్స్ ద్వారా
15. ప్రాపర్టీస్‌ను సేల్ చేయడం ద్వారా, లేదా ఇతర వస్తువులను అమ్మడం ద్వారా
16. మీ క్రియేటివ్ పోటోలను అమ్మడం ద్వారా
17. వెబ్‌సైట్ టెస్టింగ్ ద్వారా
18. టెక్ సపోర్ట్ ద్వారా

19. పలు రకాల సర్వీస్‌ల ద్వారా

20. వెబ్‌సైట్ నేమ్స్‌ను అమ్మడం ద్వారా .. ఇలా పలు రకాల అవకాశాలు ఆన్‌లైన్‌లో మీకోసం ఎదురు చూస్తున్నాయి. కానీ ఇవన్నీ కూడా అంత సులువేం కాదు. వస్తువవులను అమ్మడం ఒకటి సులువే. కానీ వాటిని తయారు చేయాలి. మన వద్ద ఉన్న పాత వాటిని అమ్మడం మాత్రం సులువు. ఇంకా ట్యూషన్, కోడింగ్, డేటా వర్క్‌లు, ట్రాన్స్‌లేషన్, ఆర్టికల్ రైటింగ్, టెక్నికల్ సపోర్ట్, టెస్టింగ్ చేయడం ... ఇలా ఏ పని అయినా కూడా స్కిల్‌తో కూడుకున్న పనే.

ఆన్‌లైన్‌లో కూడా సులువుగా డబ్బులు రావు. అలా ఎవరైనా చెప్పితే అది తప్పే. చాలా మంది ఆన్‌లైన్‌ను అడ్డం పెట్టుకుని డబ్బులు గుంజడం కోసం ఇలా నాటకాలు ఆడుతుంటారు. కావున వీరి పట్ల జాగ్రత్తగా ఉండాలి.

1. వెబ్‌సైట్, బ్లాగు ద్వారా ..

గతంలో ముఖ్యమైన పద్ధతుల గురించి తెలుసుకున్నాం. వాటిలో ఇది ఒకటి. దీని గురించి గత సంచికలో కూడా ఇచ్చాం. మీ వద్ద స్కిల్స్ ఉంటే వాటినే పెట్టుబడిగా పెట్టి వెబ్‌సైట్ లేదా బ్లాగుని నిర్వహించండి. మీ వెబ్‌సైట్‌కు నెటిజన్స్ కూడా రావాలి. అంటే వెబ్‌సైట్‌లోని కంటెంటే ముఖ్యం. కంటెంట్‌ను అప్‌డేట్ చేయడం, కంటెంట్‌ను ఇచ్చే విధానం కూడా క్రియేటివ్‌గా ఉండేలా చూడండి. ఒకసారి మీ వెబ్‌సైట్ మంచి ప్రచారాన్ని పొందితే ఇక మీకు తిరుగు ఉండదు. ఆన్‌లైన్‌లో పలు సంస్థలు ప్రకటనలు ఇస్తాయి. అలాగే వెబ్‌సైట్‌కు మార్కెట్ వేల్యూ పెరుగుతూ ఉంటుంది. ఆన్‌లైన్‌లో ప్రకటనలు ఇవ్వడం కోసం గూగుల్ యాడ్‌సెన్స్, బైసెల్ యాడ్స్ వంటివి చాలా ఉన్నాయి. google adsense, affiliate websites, buy sell ads మొదలైనవన్నీ యాడ్ నెట్‌వర్క్‌లే.

2. న్యూస్ లెటర్స్ ద్వారా ..

సొంతం న్యూస్ లెటర్స్‌ను పబ్లిష్ చేస్తున్నారా. మీకు తెలిసిన విషయాలను పదిమందితో న్యూస్ లెటర్స్ ద్వారా షేర్ చేయాలనుకుంటే ఆన్‌లైన్‌లో చేయండి. న్యూస్‌లెటర్స్ సబ్‌స్క్రిప్షన్స్ తీసుకోవడం ద్వారా డబ్బులు పొందగలం. ఉదాహరణకు http://www.hackernewsletter.com/, http://nowiknow.com/ ... ఈ వెబ్‌సైట్స్‌ను ఒక సారి గమనించండి.

3. యుట్యూబ్ చానల్ ద్వారా

ఈ పద్ధతి గురించి ప్రతి ఒక్కరికి తెలిసిందే. దీని గురించి ఇది వరకే తెలుసుకున్నాం. యుట్యూబ్‌లో సొంత చానల్ ఏర్పాటు



చేసుకోండి. ఇందులో వీడియో కంటెంట్‌ను నిరంతరం పోస్ట్ చేస్తూ ఉండండి. యుట్యూబ్ వారే యాడ్స్‌ను ఇస్తుంటారు. ఇవే వీడియోలను మీ వెబ్‌సైట్‌లో కూడా ఎంబెడ్ చేసుకోవచ్చు. oneload.com అనే ఒక వెబ్‌సైట్ ద్వారా మీ వీడియోలను అనేక వీడియో సైట్స్‌కు డిస్ట్రిబ్యూట్ చేసుకోగలరు.

4. డిజైన్ చేసిన వాటిన అమ్మడం ద్వారా

ఆన్‌లైన్‌లో లభించే DIY Skills (do it yourself projects) స్కిల్స్ ద్వారా పలు ప్రాజెక్ట్‌లను పూర్తి చేయవచ్చు. అలాగే మనకు తెలిసిన విషయాల ద్వారా తయారు చేసిన వేటినైనా ఆన్‌లైన్‌లోనే

## ఈ సైట్స్‌లో చేరితే కానీ వర్క్‌లు రావు ..!



✍ ఇక్కడ పలు రకాల ఆన్‌లైన్ ఎర్నింగ్స్ గురించి అందించాం. అయితే ఆన్‌లైన్‌లో అవుట్‌సోర్సింగ్ ద్వారా పలు రకాల పనులను ఇచ్చే అనేక వెబ్‌సైట్స్
ఉన్నాయి. వీటిలో మనం చేరితే కానీ మనకు వర్క్‌లు రావడం జరగదు. ముందుగా ఈ సైట్స్‌లో చేరే ముందు స్కిల్స్ ఉండాలి. అనేక రకాల పనులు ఆన్‌లైన్‌లో నిత్యం అవుట్‌సోర్సింగ్ జరుగుతుంటాయి.

ఈ వర్క్‌లను పొందాలంటే ఖచ్చితంగా కొన్ని వెబ్‌సైట్స్‌లో మనం చేరాలి. ఈ వెబ్‌సైట్స్‌లో చేరడం ద్వారా ట్రాన్స్‌లేషన్ వర్క్‌లు, లీగల్ సర్వీస్‌లు, డాక్యుమెంటేషన్, ట్యూషన్స్, కంటెంట్‌ను అమ్మడం, డేటా ఎంట్రీ వర్క్‌లు .. ఇలా అనేక ప్రాజెక్ట్‌లు అందుబాటులో ఉంటాయి.

edymy, skillshare, elance.com, guru, peopleperhour.com, freelancer.com, mturk.com .. వంటి పలు వెబ్‌సైట్స్ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి. ఈ వెబ్‌సైట్స్‌ను ముందుగా పూర్తిగా చదవండి. వెబ్‌సైట్స్‌లోని నియమాలు కూడా చదవాలి. అలాగే ఇక్కడ ఎక్కడే కానీ డబ్బులు కట్టాల్సిన అవసరం లేదు. మనం వర్క్‌ను అవుట్‌సోర్సింగ్ ద్వారా పొందే ముందు, ఖచ్చితంగా క్లయింట్‌తో పూర్తిగా నియమాలు మాట్లాడుకోవాలి. పేమెంట్స్ గురించి, వర్క్‌ను ఎప్పటిలోగా డెలివరీ ఇవ్వాలి వంటివి. అలాగే పై వెబ్‌సైట్స్ మధ్యవర్తిగా ఉంటాయే తప్ప క్లయింట్‌తో మనతో పేమెంట్స్ గురించి ఇన్వాల్వ్ కావు. కావున ప్రతి విషయాన్ని కూడా మనం ఈ వెబ్‌సైట్స్ ద్వారా వర్క్‌లను ఇచ్చే క్లయింట్‌తో క్షుణ్ణంగా మాట్లాడుకోవాలి.

సేల్ చేయగలరు. మీ వద్ద ఉండే క్రియేటివ్ వస్తువులను "etsy.com, ebay.com, artfire.com ... వంటి వెబ్‌సైట్స్ ద్వారా సేల్ చేసుకునే వీలుంది. చాలా వరకు స్టోర్స్ ద్వారానే చేస్తున్నప్పటికీ కొన్ని రకాల వస్తువులు కొన్ని చోట్ల బాగా సేల్ అయ్యే వీలుంది.

5. ఆన్‌లైన్ స్టోర్‌లను క్రియేట్ చేసుకోవడం ద్వారా

ఆన్‌లైన్‌లో మీకంటూ ఒక స్టోర్‌ని క్రియేట్ చేసుకోవచ్చు. ఇక్కడి నుంచే మీ వద్ద ఉండే వస్తువులను, మీరు తయారు చేసే వాటిని అమ్మవచ్చు. దీని కోసం squarespace.com, eaby.in, amazon.in ... వంటి వెబసైట్స్ సహాయం తీసుకొండి. సాదారణంగా పాత వాటిని లేదా సింపుల్‌గా మీరు తయారు చేసే కొన్ని రకాల వస్తువులను అమ్మలాంటే క్వికర్, ఓఎల్ఎక్స్... వంటి వెబ్‌సైట్స్ ద్వారా అమ్మగలరు. కానీ పూర్తిస్థాయిలో మీ కొత్త కొత్త ఉత్పత్తులను అమ్మాలంటే ఆన్‌లైన్‌లో స్టోర్‌ని ఏర్పాటు చేసుకొండి.

6. బుక్స్‌ను పబ్లిష్ చేయడం ద్వారా

మీ వద్ద పుస్తకాలు ఉన్నాయి. వాటిని ప్రింట్ చేసి బుక్‌స్టోర్‌కి పంపి అమ్మడం కంటే ఆన్‌లైన్‌లో కూడా అమ్మవచ్చు. మీ తెలివి తేటలను, మీకు తెలిసిన అంశాలను పుస్తక రూపంలో రాస్తూ .. అయా పుస్తకాలను ఆన్‌లైన్‌లో కూడా అమ్మవచ్చు.దీని కోసం amazon kindle stroe, eaby.in, dailyhunt, magzter, kinige, google play, i books, bookbaby, smashwords ... వంటి వెబ్‌సైట్స్ ఉపయోగపడతాయి. పుస్తకాల కోసం సొంత వెబ్‌సైట్‌ను కూడా తయారుచేసి ఇక్కడ కూడా అమ్మవచ్చు. డబ్బులు రావడానికి పేమెంట్ గేట్‌వేలను తీసుకోవాలి.

7. టీచింగ్ స్కిల్స్ ఉంటే...

కంటెంట్‌ను ఆన్‌లైన్‌లో అమ్మడం ద్వారానూ అలాగే మీలో టీచింగ్ స్కిల్స్ ఉంటే కూడా ఆన్‌లైన్ ద్వారా సులువుగా సంపాదించగలరు. దీని కోసం udemy, skillshare... వంటి వెబ్‌సైట్స్ బాగా ఉపయోగపడతాయి. ఇక్కడ ఇన్‌స్ట్రకర్‌గా జాయిన్ కావడం ద్వారా టీచింగ్ చేస్తూ డబ్బులు సంపాదించే వీలుంది.

8. కోడింగ్ తెలిసి ప్రొగ్రామింగ్ స్కిల్స్ ఉంటే...

మీరే ఏదేని ప్రొగ్రామ్స్‌ను తయారు చేసారు. వాటిని ఆన్‌లైన్‌లో అమ్ముకొండి. అలాగే మీకు కోడింగ్ తెలిసి ఉండి, ఏదేని కోడింగ్‌ను డెవలప్ చేసి ఉంటే guru, elance, rent a coder .. వెబ్‌సైట్స్ ద్వారా మీ కోడింగ్ స్కిల్స్‌తో డబ్బులు సంపాదించవచ్చు. కోడింగ్ నేర్పించడానికి కూడా ఆన్‌లైన్‌లో అనేక వెబ్‌సైట్స్ ఉన్నాయి. దాని గురించి ఇదే సంచికలో అందించాం గమనించగలరు.

9. ఒకరికి సహాయం చేయడం ద్వారా

ఆన్‌లైన్‌లో సపోర్ట్ చేయడం లేదా మీరు వర్క్ చేయడం ద్వారా సంపాదించగలరు. వర్చువల్ ఆఫీస్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెన్స్, లైవ్ వీడియోల ద్వారా సమాచారం ఇవ్వడం... ఇలా ఏ పని చేసినా కూడా డబ్బులు వస్తాయి. వీటి కోసం taskrabbit, odesk, google help outs, elance ... వంటి వెబ్‌సైట్స్ చూడండి.

10. యాప్స్, ఇతర డెవలప్‌మెంట్ ద్వారా

స్క్రిప్టులు, బ్రౌజర్ ఎక్స్‌టెన్షన్స్, యాప్స్, ప్లగ్ఇన్స్ .. ఇలా పలు వాటిని మీరు తయారు చేసి ఉంటే వాటిని code canyon, chupa mobile.com, bin press .. వెబ్‌సైట్స్ ద్వారా సేల్ చేయండి.

11. డేటా వర్క్‌ల కోసం అయితే

ఆన్‌లైన్‌లో ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరికి అవసరాలు ఉంటాయి. వారి అవసరాలను ఇతరులతో చేపిస్తుంటారు. ఒకవిధంగా ఆన్‌లైన్‌లో అవుట్‌సోర్సింగ్ ద్వారా పనులు అవుతుంటాయి. మీకు ఏదేని వర్క్ కావాలంటే ఇతరులకు కొంత డబ్బులు చెల్లించి చేయించుకుంటారు. ఆన్‌లైన్‌లో అవుట్‌సోర్సింగ్ వర్క్‌లను ఇవ్వడం కోసం పలు వెబ్‌సైట్స్ ఉన్నాయి. అమెజాన్ సర్వీస్ అయిన mturk.com , elance, guru, odesk, people per hour, crowdspring, 99 designs, design crowd .. వంటి వెబ్‌సైట్స్ చూడండి. ఇంకా ఇతర అనేక అవుట్‌సోర్సింగ్ జాబులను ఇచ్చే పలు వెబ్‌సైట్స్‌ను పక్క పేజీలోని బాక్స్‌లో చూడగలరు.

12. మ్యూజిక్‌ను సేల్ చేయడం ద్వారా

మ్యూజిక్స్‌ను రికార్డు చేసి వాటిని ఆన్‌లైన్‌లో పెట్టి అమ్మండి. మీ పాటలు వినసొంపుగాను, క్రియేటివ్‌గాను ఉంటే ఆన్‌లైన్‌లో మంచి సేల్స్ ఉంటాయి. ఆన్‌లైన్‌లో DistroKid, Tunecore, loudr.fm and CDBaby ... వంటి పలు వెబ్‌సైట్స్ ద్వారామీ మ్యూజిక్ అల్బమ్స్‌ను సేల్ చేసుకోవచ్చు. అలాగే మీకు మంచి వాయిస్ ఉంటే అడియో నరేటర్‌గా లేదా వాయిస్ ఓవర్ అర్టిస్ట్‌గా సేవలిచ్చి డబ్బులు సంపాదించవచ్చు. దీని కోసం VoiceBunny, Voice123 వంటి వెబ్‌సైట్స్‌ను ఉపయోగించుకోవాలి.

13. అఫ్లియేట్ మార్కెటింగ్ ద్వారా

ఇది చాలా ముఖ్యమైన పద్దతి. దీని గురించి కూడా ఇది వరకే తెలుసుకున్నాం. మీ వెబ్‌సైట్ లేదా బ్లాగ్‌లో పలు సంస్థలు యాడ్స్‌ను తీసుకుంటూ డబ్బులు సంపాదించవచ్చు. యాడ్స్‌ను ఇచ్చే పలు అఫ్లియేట్ మార్కెటింగ్ సైట్స్ commission juntion, click bank, value click , double click, linkshare, vigilink ... వంటి వెబ్‌సైట్స్‌ను ఉపయోగించుకోవాలి.

14. ఆన్‌లైన్ ట్యూషన్స్ ద్వారా

ఆన్‌లైన్ ట్యూటర్‌గా డబ్బులు సంపాదించగలరు. ఎడ్యుకేటర్స్, టీచర్స్ తదితరులు ఆన్‌లైన్ ద్వారా విద్యార్థుల హోం వర్క్ చేయడం, వారి ప్రొజెక్ట్‌లను పూర్తి చేయడం, ముఖ్యమైన సబ్జెక్టులను టీచ్ చేయడం... వంటివి చేయడంద్వారా డబ్బులు పొందగలరు. దీని కోసం Tutor.com, InstaEdu , TutorVista .. వెబ్‌సైట్స్‌ను బ్రౌజింగ్ చేయండి.



15. ప్రాపర్టీస్‌ను సేల్ చేయడం ద్వారా, లేదా ఇతర వస్తువులను అమ్మడం ద్వారా

ఇతరుల ప్రాపర్టీస్‌ను (బ్రోకర్‌గా ఉంటూ) అమ్మడం ద్వారా సంపాదించవచ్చు. అలాగే మీ వద్ద ఉండే పాత పుస్తకాలు, టాయ్స్, డివిడిలు, గాడ్జెట్స్, ఫర్నిచర్ .. వంటి వేటినైనా కూడా ఆన్‌లైన్‌లో అమ్మవచ్చు. వీటి కోసం airbnb.com, quickr, olx .. ఈ వెబ్‌సైట్స్‌ను బ్రౌజింగ్ చేయండి.

16. మీ క్రియేటివ్ పోటోలను అమ్మడం ద్వారా

పోటోగ్రఫీ మీ హాబీ అయితే దాని ద్వారా డబ్బులు పొందగలరు. మీరు తీసిన పోటోలకు మెరుగులు దిద్ది వాటిని ఆన్‌లైన్‌లో అమ్మే వీలుంది. మీ పోటోలను అమ్మడానికి ఆన్‌లైన్‌లో Creative Market, PhotoDune, iStockPhoto or ImgEmbed వంటి పలు వెబ్‌సైట్స్ వాడుకలో ఉన్నాయి. ఆన్‌లైన్‌లో అనేక మందికి నిత్యం అనేక పోటోలు అవసరమవుతాయి. పోటోలకు మంచి డిమాండ్ ఉంటుంది.

17. వెబ్‌సైట్ టెస్టింగ్ ద్వారా

వెబ్‌సైట్స్‌ను టెస్ట్ చేయడం ద్వారా అలాగే వెబ్‌సైట్స్‌ను రివ్యూ చేయడం వలన కూడా డబ్బులు పొందగలరు. దీని కోసం User testing.com వెబ్‌సైట్‌ను ఒకసారి చూడండి.

18. టెక్ సపోర్ట్ ద్వారా

ఆన్‌లైన్‌లో మీకు తెలిసిన విషయాలను ఇతరులకు తెలియచేయడం ద్వారా వారికి సపోర్ట్ ఇచ్చినట్టు ఉంటుంది. స్కైపీ, క్రోమ్ రిమోర్ట్ డెస్క్‌టాప్ షేరింగ్ .. వంటి వాటి ద్వారా మీ సపోర్ట్‌ను అందిస్తూ డబ్బులు గడించవచ్చు.

19. పలు రకాల సర్వీస్‌ల ద్వారా

ట్రాన్స్‌లేషన్, గ్రాఫిక్ డిజైనింగ్, ఎస్‌ఈఓ, ఆర్టికల్ రైటింగ్, డాక్యుమెంటేషన్, టెక్ సపోర్ట్ ... వంటి ప్రతి సర్వీస్‌ను అందిస్తూ ఆన్‌లైన్‌లో సంపాదించగలరు. దీని కోసం పలు వెబ్‌సైట్స్ మద్యవర్తిగా ఉంటూ సేవలు అందిస్తున్నాయి. ఈ వెబ్‌సైట్స్ ద్వారానే మనకు పలు రకాల పనులు వస్తుంటాయి. వాటిని పూర్తి చేసి ఇవ్వడం ద్వారా డబ్బులు పొందగలం. Fiverr , PeoplePerHour ..వంటి వెబ్‌సైట్స్‌ను ఉపయోగించుకోవాలి. ఇటువంటి సర్వీస్‌లను అందించే పలు వెబ్‌సైట్స్‌ను పక్క పేజీలోని బాక్స్‌లో లిస్ట్ చేసాం.

20. వెబ్‌సైట్ నేమ్స్‌ను అమ్మడం ద్వారా

ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్స్ పేర్లు కీలకమైనవి. అనేక మంది ముఖ్యమైన మంచి నేమ్‌ను కలిగిన వాటిని రిజిష్టర్ చేసి పెట్టుకుంటారు. తర్వాత ఈ వెబ్‌సైట్స్‌ను అవసరం ఉన్న వారికి అమ్ముకుంటారు. దీన్నే Domains flipping అని పిలుస్తారు. దీనికోసం ఆన్‌లైన్‌లో Flippa, GoDaddy Auctions, Sedo  వంటి పలు వెబ్‌సైట్స్ వాడుకలో ఉన్నాయి. వీటి ద్వారా మీ వద్ద ఉన్న వెబ్‌సైట్‌కు మంచి డిమాండ్‌ను సృష్టించుకుని అమ్మవచ్చు.

నోట్ : ప్రతి ఆన్‌లైన్ ఎర్నింగ్ టెక్నిక్‌ను ఇక్కడ ఇచ్చాం. మీ వద్ద వాటికి తగిన స్కిల్స్ ఉంటే డబ్బులు సంపాదించగలరు. ఈ టెక్నిక్స్‌పై పట్టు ఉంటే ఇంటి వద్ద నుంచే డబ్బులు పెద్ద మొత్తం సంపాదించగలరు. అంతే కానీ ఆన్‌లైన్ ఏవరో చెప్పారని డబ్బులు కట్టి మోసపోవద్దు. అవకాశాలు ఉన్న ప్రతి చోట ప్రజలను దోచుకోవడం అనేక మంది మోసగాళ్లు పుట్టుకొస్తుంటారు. కావున జాగ్రత్తగా వ్యవహరించండి.



# గూగుల్ గురించి తెలియని విషయాల కోసం ఈ వెబ్ లింక్స్‌ను ఒకసారి చెక్ చేసి చూడండి...

## 3. అన్నింటిని స్టోర్ చేసుకుని ఇస్తుంది ...

గూగుల్ మన డేటా మొత్తాన్ని ఎక్స్‌పోర్ట్ చేసుకునేలా వీలు కల్పిస్తుంది. మనం ఆన్‌లైన్‌లో ఎక్కువగా గూగుల్ ద్వారానే డేటాను నిర్వహిస్తూ ఉంటాం. గూగుల్ పోటోలు, కాంటాక్ట్స్, జీ మెయిల్ మేసేజ్‌లు, యుట్యూబ్ వీడియోలు .. ఇలా పలు రకాల వాటిని మనం అవసరమైనప్పుడు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీని కోసం ఈ https://www.google.com/takeout లింక్‌ను ఒకసారి గమనించండి.



✍ కంప్యూటర్ ఓపెన్ చేసిన వెంటనే ఇంటర్నెట్‌ను తప్పకుండా ఉపయోగిస్తాం. ఇంటర్నెట్ లేకపోతే కంప్యూటర్‌ని ఉపయోగించలేని పరిస్థితి వచ్చిందంటే ఆశ్చర్యపోనవసరం లేదు. ఇంటర్నెట్‌లో బాగా ప్రాచుర్యాన్ని పొందిన గూగుల్‌కు సంబందించి పలు రకాల విషయాలు చాలా మందికి తెలియకపోవచ్చు. గూగుల్‌కు సంబందించిన పలు వివరాలను అందించే కొన్ని రకాల యుఆర్ఎల్ (వెబ్ లింక్స్) గురించి ఈ మాసం తెలుసుకుందాం.

## 1. పాస్‌వర్డ్‌లను స్టోర్ చేసుకుంటుంది ...

గూగుల్ అనే సెర్చ్ఇంజన్ చాలా శక్తివంతమైంది. ఇంటర్నెట్‌ను ఉపయోగించే యూసర్స్ నెట్ ద్వారా పలు రకాల పనులను చేస్తుంటారు. అనేక వెబ్‌సైట్స్‌ను విజిట్ చేయడం. మెయిల్ చూడటం, సోషల్ మీడియా ఉపయోగించడం, చాటింగ్ చేయడం .. ఇలా పలు పనులు చేస్తుంటారు. ఈ క్రమంలో అవసరమైన చోట లాగిన్ కావాల్సి ఉంటుంది. గూగుల్ క్రోమ్‌ను ఉపయోగించి వెబ్‌సైట్స్‌లోకి లాగిన్ అవుతుంటాం. అలాగే స్మార్ట్‌ఫోన్స్‌లో అండ్రాయిడ్ ద్వారా వెబ్‌సైట్స్‌లోకి లాగిన్ అవుతూ ఉంటాం. ఇలా చేస్తున్నప్పుడు మనం ఇచ్చే పాస్‌వర్డ్‌లను గూగుల్ స్టోర్ చేసి పెట్టుకుంటుంది. దీనికొక ప్రత్యేక వెబ్‌సైట్‌ను ఉంచి వాటిని స్టోర్ చేసి పెట్టుకుంటుంది. ఒకసారి కింది లింక్‌ను ప్రెస్ చేసి చూడండి.

https://passwords.google.com

ఇక్కడ చెప్పుకునే లింక్స్‌ను సాదారణంగా మనం బ్రౌజ్ చేయం. గూగుల్ వద్ద ఇటువంటి లింక్స్ ఉన్నాయనే విషయం కూడా మనకు తెలియదు.

## 2. ఆన్‌లైన్‌లో మీరేం చూస్తున్నారు ...

గూగుల్ తల్లి ఆన్‌లైన్‌లో మనం ఏమి చేస్తున్నాం అనేది చూస్తూ ఉంటుంది. చాల మందికి ఈ విషయం తెలియకపోవచ్చు. ఆన్‌లైన్‌లో మనం చేసే ప్రతి పని కూడా ట్రాక్ అవుతూ ఉంటుంది. కావున ఇబ్బంది పెట్టే పనులకు దూరంగా ఉండటం ఉత్తమం. ఆన్‌లైన్‌లో మనం చూసే వెబ్‌సైట్స్ అన్నింటిని కూడా గూగుల్ గుర్తుపెట్టుకుని ఉంటుంది. ఈ వెబ్‌సైట్స్ ద్వారానే మన హాబీలు, ఏవి ఇష్టం, ఏవి ఇష్టం ఉండవో గెస్ చేసి పెట్టుకుంటుంది. దీని అదారంగానే గూగుల్ పలు రకాల యాడ్స్‌ను మనం ఇంటర్నెట్‌ను చూసే సమయంలో మనకు కన్పించేలా ప్లాన్ చేస్తుంది. గూగుల్ మనల్ని చూస్తుందో లేదో ఈ లింక్ ద్వారా చెక్ చేసుకొండి.

https://www.google.com/ads/preferences/

## 4. గూగుల్‌కు కంప్లెట్ చేయాలా...

మీ కంటెంట్ వేరే వెబ్‌సైట్స్‌లో మీరు చూసి ఉంటే వెంటనే గూగుల్‌కు కంప్లైట్ చేయవచ్చు. గూగుల్‌కు చెందిన Blogger, AdSense, Google+ or YouTube వంటి వాటిని ఉపయోగించి కంటెంట్‌ను పోస్ట్ చేసి ఉంటారు. ఈ కంటెంట్‌ను ఇతరులు ఉపయోగించి ఉంటే వెంటనే వారు కంటెంట్‌ను తొలగించే మీరు గూగుల్‌కు కంప్లైట్ చేయుండి. ఆలాగే మీ కంటెంట్‌ను చోరి చేసే సైట్స్ లింక్‌లను గూగుల్ సెర్చింగ్‌లో కనపడకుండా కూడా గూగుల్ చేసే వీలుంది. కావున ఆన్‌లైన్‌లో సైట్ ఓనర్స్ పర్మిషన్ లేకుండా వారి డేటాను తీసుకునే ప్రయత్నం



చేయకూడదు. ఇలాగే ఫేస్‌బుక్‌లాంటి సైట్స్‌లో కూడా మీ డేటాను వేరే వారు తీసుకుంటే కూడా కంప్లైట్ చేయవచ్చు. గూగుల్ అందిస్తున్న ఈ లింక్ https://support.google.com/legal ద్వారా మీరు కంప్లైట్ చేయండి. ఈ లింక్స్ అన్నీ కూడా సాధారణంగా గూగుల్ పబ్లిక్‌గా అందరికీ తెలిసేలా ఉండవు.

### 5. లోకేషన్‌ను రిపోర్ట్ చేస్తుంది ...

అండ్రాయిడ్‌ని కలిగిన స్మార్ట్‌ఫోన్‌ను ఉపయోగిస్తుంటే ఇది మన లోకేషన్‌ను ట్రేస్ చేస్తుంది. అయితే నెట్ కనెక్షన్ కూడా కలిగి ఉండాలి. మనం లోకేషన్‌ను, ఎక్కడికి వెళ్లుతున్నామనేది కూడా అండ్రాయిడ్ ట్రేస్ చేస్తూ, గుగూల్ సర్వర్స్‌కు తెలియచేస్తుంది. ఈ డేటాను తిరిగి గూగుల్ మ్యాప్స్ ద్వారా మనం పొందగలం. దీనికి సంబంధించిన వివరాల కోసం https://maps.google.com/locationhistory ఈ లింక్‌ను చూడండి.

### 6. గూగుల్‌లోకి లాగిన్ కావడానికి ...

గూగుల్‌లో మనం లాగిన్ కావాలంటే సాధారణంగా గూగుల్ ఇమెయిల్ ఐడీనే యూసర్ నేమ్‌గా ఉపయోగించి లాగిన్ అవుతుంటాం. ఇతర వేరే ఇమెయిల్ ఐడీ ద్వారా కూడా లాగిన్ ప్రాసెస్ చేయవచ్చు. దీని కోసం https://accounts.google.com/SignUpWithoutGmail ఈ లింక్‌ను ఉపయోగించండి.

### 7. ప్రతిదీ రికార్డు చేస్తుంది ...

ఆన్‌లైన్‌లో మనం సెర్చింగ్ చేసే ప్రతి టర్మ్‌ను కూడా రికార్డు చేస్తుంది. అలాగే యుట్యూబ్‌లో చూసే ప్రతి వీడియోను , ఆన్‌లైన్‌లో చూసే లేదా క్లిక్ చేసే ప్రతి యాడ్‌ను రికార్డు చేస్తుంది. ఒకసారి ఈ కింద ఇచ్చే లింక్స్‌ను చెక్ చేసి చూడండి.

https://history.google.com
https://history.google.com/history/audio
https://www.youtube.com/feed/history

ఆన్‌లైన్‌లో మనం ప్రతీ విషయా రికార్డు అవుతున్న విషయం మనకు అర్థమవుతుంది కదా. కావున ఎటువంటి ఇబ్బందికరమైన విషయాలు చేయకుండా ఉండాలి.

### 8. అక్కౌంట్స్ టర్మినేట్ కాకుండా ...

జీమెయిల్‌ను 9 నెలలలోపు ఒకసారి కూడా చెక్ చేసుకోకుండా ఉంటే , అక్కౌంట్‌ను టర్మినేట్ చేస్తుంది. గూగుల్ పాలసీనే ఇది. అయితే మీ మెయిన్ జీమెయిల్ అక్కౌంట్‌నే ఇతర గూగుల్ సర్వీస్‌లకు కూడా ఉపయోగించి ఉండవచ్చు. కావున మీకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఉండాలంటే గూగుల్ నుంచి రిమైండర్స్ వచ్చేలా చేసుకోవాలి. దీని వలన జీమెయిల్ లాగిన్ అవుతూ ఉంటాం. దీని కోసం https://www.google.com/settings/account/inactive లింక్‌ను ఒకసారి ప్రెస్ చేయండి.

### 9. అక్కౌంట్స్ హ్యాక్ అవుతుందా ...

మీరు ఉపయోగించే గూగుల్ అక్కౌంట్స్ వేరే వారు చూస్తున్నారనే అనుమానం ఉందా..అయితే వెంటనే చెక్ చేసుకుని చూడండి. అయితే యాక్టివిటీ రిపోర్ట్‌ను చూడటం ద్వారా మీ ప్రతి లాగిన్ కూడా చూడవచ్చు. మీరు చేసే లాగిన్ కాకుండా వేరే లాగిన్ ఎక్కడ జరిగినా దాన్ని లోకేషన్, ఐపీ అడ్రస్‌తో సహా మనకు తెలియచేస్తుంది. దీని కోసం ఈ కింది లింక్‌ను ఒకసారి ప్రెస్ చేయండి.

https://security.google.com/settings/security/activity

### 10. గూగుల్ యాప్స్ అడ్మిన్స్ కోసం ...

మీ గూగుల్ అక్కౌంట్ హ్యాక్ అయిందని మీకు అనిపిస్తే, ఈ https://admin.google.com/domain.com/VerifyAdminAccountPasswordReset ద్వారా మీ అడ్మిన్ పాస్‌వర్డ్‌ను మార్చుకోవచ్చు.



✍ ఆన్‌లైన్‌లో నేడు ప్రతిదీ ఉచితంగానే లభిస్తుంది. పెయిడ్ సర్వీస్‌లు ఉన్నప్పటికీ, అత్యధికంగా పలు సర్వీస్‌లు ఉచితంగానే లభిస్తున్నాయి. ముఖ్యంగా ఓపెన్‌సోర్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అనేక సాఫ్ట్‌వేర్స్ ఉచితంగానే లభిస్తున్నాయి. పెయిడ్ సాఫ్ట్‌వేర్స్ కంటే ఇవే బాగా పనిచేస్తున్నాయి. ఓపెన్‌సోర్స్‌లో అనేక టూల్స్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఉపయోగించవచ్చు. ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్స్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఉపయోగించకుండానే, నేరుగా ఆన్‌లైన్‌లోనే సాఫ్ట్‌వేర్స్‌ను ఉపయోగించేలా పలు ఆన్‌లైన్ సర్వీస్‌లు కూడా అందుబాటులో ఉన్నాయి. వీడియో ఎడిటింగ్‌లో ఉపయగించే పలు రకాల ఆన్‌లైన్ ఎడిటర్స్ గురించి ఈ మాసం తెలుసుకుందాం. ఆన్‌లైన్ వీడియో ఎడిటర్స్ ద్వారా మీ వీడియోలను ఎడిట్ చేయడం సులువే. ఇంటర్నెట్ స్పీడ్ అలాగే సిస్టమ్‌లోని ర్యామ్ ఎక్కువగా ఉండాలి. వీడియోల మెమోరీ ఎక్కువగా ఉంటుంది కావున సిస్టమ్ ప్రాసెసర్, ర్యామ్ కాస్త అడ్వాన్స్‌డ్ అయితేనే బాగుంటుంది. అలాగే ఇంటర్నెట్ కనెక్షన్ కూడా బ్రాడ్‌బ్యాండ్ అయి ఉండాలి.



# ఆన్‌లైన్‌లో ఉచితంగా వీడియో ఎడిటర్స్

✍ స్మార్ట్ ఫోన్స్ వచ్చిన తర్వాత అనేక మంది వీడియోలను, పోటోలను సొంతంగానే ఎడిట్ చేయాల్సిన పరిస్థితి ఉంది. నేడు ప్రతి ఒక్కరు ఒక పోటో & వీడియోగ్రాఫరే. మీ వద్ద వీడియోలను ఎడిటింగ్ చేయాలంటే పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదు. అందుబాటులో ఉన్న వీడియో ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్స్‌ను ఉపయోగించి సులువుగా చేయగలరు. ఆన్‌లైన్‌లో పలు వీడియో ఎడిటర్స్ వాడుకలో ఉన్నాయి. వీటిని ఉపయోగించడం ద్వారా మీ వీడియోలను మీరే ఎడిటింగ్ చేయగలరు.


youtueb, vine, instagram, vimeo .. వంటి పలు వెబ్‌సైట్స్‌లలో వీడియోలను అప్‌లోడ్ చేస్తుంటాం. స్మార్ట్‌ఫోన్‌ల ద్వారాను లేదా సిస్టమ్‌లోని స్క్రీన్ కాస్టింగ్ సాఫ్ట్‌వేర్‌ల ద్వారా తయారు చేసే వీడియోలను మరింత అందంగా తయారు చేయాలంటే పలు వీడియో ఎడిటర్స్ అవసరం ఉంది.

## Youtube Editor (youtube.com/editor)

వీడియో స్ట్రీమింగ్ వెబ్‌సైట్స్‌లో కల్లా యుట్యూబ్ వెబ్‌సైట్ బాగా వాడుకలో ఉంది. అనేక మంది వీడియోలను చూడటం, అక్కడే అప్‌లోడ్ చేయడం చేస్తున్నారు. వీడియోలను ఎడిటింగ్ చేయడం కోసం యుట్యూబ్ ప్రత్యేకంగా ఎడిటర్‌ను అందిస్తుంది. యుట్యూబ్ వీడియో ఎడిటర్ అందించే పలు ఫీచర్స్ ద్వారా వీడియో ఎడిటింగ్‌ను సులువుగా నిర్వహించగలరు. వీడియోలను ట్రిమ్మింగ్ చేయడం, వీడియోలను కలపడం చేయగలం. వీడియోలకు అడియో, మ్యూజిక్‌ను కలపవచ్చు. యుట్యూబ్‌లోనే సౌండ్ ట్రాక్స్ ఉంటాయి. నచ్చిన వాటిని మీ వీడియోలకు కలపవచ్చు. వీటితో పాటుగా కొన్ని రకాల స్పెషల్ ఎఫెక్ట్స్, బ్లరింగ్ టూల్స్ ... వంటివి కూడా ఇక్కడ లభిస్తాయి. యుట్యూబ్‌లో అనేక ఉచితంగా క్రియేటివ్ వీడియోలు ఉంటాయి. వీటిని మీ వీడియో ప్రాజెక్ట్‌లలో ఉపయోగించవచ్చు.

## Wondershare Filmora (http://filmora.wondershare.com/video-editor/)

వీడియో ఎడిటింగ్‌లో ఉపయోగపడే మరో ఉచిత ఆన్‌లైన్ సాఫ్ట్‌వేరే ఫిల్మోరా. వీడియో క్లిప్స్‌ను కలపడం, ట్రిమ్ చేయడం, టెక్స్ట్‌ను కలపడం, అడియోను కలపడం .. వంటివన్నీ చేయగలం. ఉపయోగపడే పలు వీడియో ఎఫెక్ట్‌లన్నీ ఈ ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్‌లో లభిస్తాయి.



## Kaltura (corp.kaltura.com)

ఓపెన్‌సోర్స్ వీడియో ఎడిటింగ్ టూల్స్‌లో ఇది మొదటిగా గుర్తింపును పొందింది. ఇతర వీడియో ఎడిటర్స్‌లో కూడా లేని అనేక ఫీచర్స్ ఇందులో లభిస్తాయి. ఇక్కడ మీ వీడియో ఎడిటింగ్‌ను సపోర్ట్ చేసే అనేక ఎడిటింగ్ టూల్స్ లభిస్తాయి. వీటి ద్వారా మీ వీడియోలను సులువుగా ఎడిటింగ్ చేయగలం.

## Video tool box (videotoolbox.com)

ఈ వీడియో ఎడిటర్‌లో ఎడిటింగ్ టూల్స్‌తో పాటుగా ఫైల్ మేనేజర్ కూడా ఉంటుంది. దీని ద్వారా ఇతర వెబ్‌సైట్స్‌లోకి ఇక్కడి నుంచే వీడియోలను అప్‌లోడ్ చేయవచ్చు. "adding watermarks, cropping, merge, demux, hand code subtitles" ... వంటి పలు రకాల ఫీచర్స్‌ను ఇది అందిస్తుంది. ఈ టూల్ ద్వారా వెబ్‌క్యామ్‌ల నుంచి,వీడియో కాస్ట్‌ల నుంచి వీడియోలను రికార్డు చేయగలం. వీడియో ఫైల్స్‌ను ఒక ఫార్మాట్ నుంచి వేరొక ఫార్మాట్ కన్వర్ట్‌కూడా చేస్తుంది. 3GP, AMV, ASF, AVI, MOV, MP4, MPG, VOB, WMV. .. వంటి పలు ఫైల్ ఫార్మాట్స్‌ను ఇది సపోర్ట్ చేస్తుంది.




## Mixer factory (mixerfactory.com)

చాలా సింపుల్ వీడియో ఎడిటింగ్ టూల్. పలు రకాల టెంప్‌లెట్స్, ఫీచర్స్‌ను ఇది అందిస్తుంది. transition, text, video, sound effects, frame level cutting .. వంటి పలు కాల ఫీచర్స్‌ను ఇది అందిస్తుంది.

## Magisto (magisto.com)

ఇది కూడా చాలా సింపుల్‌గా ఉన్నప్పటికీ అనేక రకాల ఫీచర్స్‌ను ఇది అందిస్తుంది. సాధారణంగా ఒక వీడియో ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్‌లో ఎటువంటి ఫీచర్స్ ఉంటాయో .. అటువంటి పలు ఫీచర్స్ దాదాపుగా ఇది కూడా సపోర్ట్ చేస్తుంది.

నోట్ : ఆన్‌లైన్ టూల్స్ ద్వారా ప్రొఫెషనల్ వీడియోలను తయారు చేయలేనప్పటికీ, కామన్‌గా ఉండే ఫీచర్స్‌ను అన్నింటిని పొందగలం. వీడియో ఎడిటింగ్ హాబీగా ఉన్నవారికి ఇటువంటి టూల్స్ చక్కగా ఉపయోగపడతాయి. కలెక్ట్ చేసుకున్న వీడియోలను ఈ టూల్స్ ద్వారా ఎడిటింగ్ చేసి అవసరమైతే ఆన్‌లైన్‌లోకి అప్‌లోడ్ కూడా చేయవచ్చు.




## జీ మెయిల్ షార్ట్‌కట్స్ ...

✍ ఇమెయిల్‌ను ఉపయోగించే వారిలో అత్యధిక శాతం మంది గూగుల్ సంస్థ అందిస్తున్న జీమెయిల్‌నే ఉపయోగిస్తున్నారు. ఇంటర్నెట్ ఓపెన్ అయి ఉంటే తప్పకుండా జీమెయిల్, ఫేస్‌బుక్‌ను ఓపెన్ చేసే ఉంటారు. ఇతర మెయిల్ సర్వీస్‌లు ఉన్నప్పటికీ జీమెయిల్ అనేక ఫీచర్స్‌ను అందిస్తుంది. గత సంచికలలో ఉపయోగపడే జీమెయిల్ ఫీచర్స్‌ను ఇచ్చాం.

జీమెయిల్‌ను ఉపయోగించే సమయంలో వేగంగా పనికావాలంటే పలు రకాల షార్ట్‌కట్స్‌ను ఉపయోగిస్తే సరిపోతుంది. జీమెయిల్ షార్ట్‌కట్స్ గురించి ...

*KEY BOARD SHORTCUTS*

Navigating Gmail

gi: Takes you to the inbox.
gs: Takes you to the Starred folder.
ga: Takes you to All Mail.
gc: Takes you to your Contacts list.
/: Activates the search box by placing the cursor in it. Switching Between Messages
j : Moves the cursor to the next oldest con versation (or opens it if you're already in Conversation View).
k: Moves the cursor to the next most recent

conversation.
p: Moves the cursor to the next oldest mes sage in Conversation View.
n: Moves the cursor to the next most recent message in Conversation View.
Dealing with Messages
x: Selects/deselects highlighted conversation (marked by a blue cursor).
s: Stars/unstars conversation.
#: Deletes conversation.
e: Archives conversation.
!: Marks message as spam.
Enter: Opens highlighted conversation (or opens highlighted message in Conversation View).

# 12 సోషల్ మీడియా వాస్తవాలు ...




## సోషల్ మీడియా తో అప్రమత్తంగా ఉండాలి ...

✍ సోషల్ మీడియా పదాన్ని తరుచుగా వింటున్నాం. ఇటీవల కాలంలో అనేక మంది ఈ వెబ్‌సైట్స్‌లో అక్కౌంట్స్‌ని ఓపెన్ చేసుకుంటున్నారు. కొత్తగా సోషల్ మీడియా సైట్స్‌ను ఉపయోగించే వారు కానీ, ఇది వరకు ఉపయోగిస్తున్న వారిలో కానీ అత్యధికశాతం మందికి సోషల్ మీడియాను ఎలా ఉపయోగించాలో కూడా తెలియదు. అనేక మంది అక్కౌంట్ క్రియేట్ చేసుకున్న తర్వాత ఇబ్బంది పడుతున్నవారే. తెలియని అనేక లింక్స్‌ను ఓపెన్ చేయడం, సిస్టమ్‌లోకి స్పామ్‌ని తెచ్చుకోవడం, ఇతరులను ఇబ్బంది పెట్టడం లేదా ఇతరుల ట్రాప్‌లో పడటం, అనవసరంగా విలువైన సమయాన్ని వృదా చేయడం ఇలా పలు రకాలుగా ఇబ్బంది పడుతున్నవారే. సోషల్ మీడియా అనేది కెరీర్ లేదా వ్యాపార అభివృద్ధికి కాకుండా విలువైన జీవితాన్ని ఇబ్బందుల్లో నెట్టడం కోసమే అనే విధంగా ఉపయోగిస్తున్నారు. సోషల్ మీడియాను చాలా జాగ్రత్తగా ఉపయోగించండి. కంప్యూటర్స్ ఫర్ యులో సైబర్ క్రైమ్స్ శీర్షిక ద్వారా అనేక విషయాల గురించి క్షుణ్ణంగా వివరించాం. సోషల్‌మీడియా అక్కౌంట్‌ను మంచి కోసం ఉపయోగిస్తే మంచి గుర్తింపును పొందుతారు. తాగుడు, జూదం .. వంటి వ్యసనాల మాదిరిగానే ఇది కూడా ఒక వ్యసనంగానే మారుతుంది.

## 75 శాతం మంది సోషల్ మీడియాలోనే ...

✍ సోషల్ మీడియాకు సంబందించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. ఈ విషయాలను గమనిస్తే సోషల్ మీడియాకు ఇంత శక్తి ఉందా అనిపిస్తుంది. ప్రస్తుతం మొత్తం ఇంటర్నెట్‌ను ఉపయోగించే యూసర్స్‌లో 75 శాతం మంది యూసర్స్ సోషల్ మీడియా సైట్స్‌ను యాక్సస్ చేయడం, వాటిలోనే నిరంతరం గడపడం చేస్తున్నారు. నెటిజన్స్ అంతా ఎక్కడున్నారంటే సోషల్ మీడియాలోనే కాలక్షేపం చేస్తున్నారు. మంచికి ఉపయోగించండి ఎన్నో మంచి పనులు జరుగుతాయి. అందులోని చెడు తీసుకుంటే మాత్రం జీవితం నరకప్రాయం అవుతుంది.

## యువత ఇన్‌స్టాగ్రామ్ వైపే ...

✍ సోషల్ మీడియాలో మనం తరుచుగా ఫేస్‌బుక్, ట్విట్టర్, గూగుల్ ప్లస్, యుట్యూబ్ ... వంటి వెబ్‌సైట్స్ పేర్లనే వింటూ ఉంటాం. ఇవి కాకుండా ఇంకా అనేక వెబ్‌సైట్స్ వాడుకలో ఉన్నాయి. కంప్యూటర్స్ ఫర్ యు గత సంచికలలో 50కి పైగా సోషల్ మీడియా వెబ్‌సైట్స్ గురించి చెప్పుకున్నాం. ఇటీవల కాలంలో ఫేస్‌బుక్, ట్విట్టర్ కాకుండా అత్యధిక శాతం యువత "instagram" సోషల్ మీడియా సైట్‌ని ఉపయోగిస్తున్నారు. ఒక అమెరికాలోనే 77 మిలియన్‌కు పైగానే ఇన్‌స్టాగ్రామ్‌ను ఉపయోగిస్తున్నారు. 2018 కల్లా 100 మిలియన్‌కు పైగానే యూసర్స్ ఇన్‌స్టాగ్రామ్‌ను ఉపయోగించనున్నారు.

## ప్రొఫెషనల్స్ లింక్‌డ్ ఇన్‌లో ...

✍ లింక్‌డ్‌ఇన్ వెబ్‌సైట్ కూడా బాగా ప్రాచుర్యాన్ని పొందింది. అయితే ఇందులో ఫేస్‌బుక్, ట్విట్టర్‌లో మాదిరిగా ప్రతి ఒక్కరు అక్కౌంట్ ఓపెన్ చేయడం లేదు. కేవలం ప్రొఫెషనల్స్ మాత్రమే అక్కౌంట్ ఓపెన్ చేస్తున్నారు. ఏదేని బిజినెస్‌లో కానీ, ఉద్యోగంలో కానీ ఉన్నవారు, ప్రత్యేక స్కిల్స్ కలిగిన వారు తమ గురించి తెలియచేస్తూ అక్కౌంట్‌ను ఓపెన్ చేస్తున్నారు. ఇలా అనేక రంగాలకు చెందిన నిపుణులు లింక్‌డ్‌ఇన్‌లో ఉంటున్నారు. ప్రొఫెషనల్స్ కలపడంలో ఈ వెబ్‌సైట్ చక్కగా ఉపయోగపడుతుంది.

## ఫిమేల్స్ ,మేల్స్ సమానంగా ...

సోషల్ మీడియా వెబ్‌సైట్స్ అన్నింటిలోను ఫిమేల్స్, మేల్స్ నిష్పత్తి సమానంగా ఉంటుంది. ఒక్క "pinterest" లో మాత్రం ఫిమేల్స్ 43 శాతం ఉండగా 13 శాతం మేల్స్ ఉంటున్నారు. మిగతా అన్నింటిలోను వీరి నిష్పత్తి సమానంగానే ఉంటుంది.

## కేబుల్ నెట్‌వర్క్ కంటే యూట్యూబే ...

యుట్యూబ్ వెబ్‌సైట్ అత్యంత ప్రజాదరణ పొందిన వీడియో స్ట్రీమింగ్ వెబ్‌సైట్. దీన్ని సోషల్ మీడియా వెబ్‌సైట్‌గానే చెప్పవచ్చు. ఇందులో కూడా అనేక మంది చానల్స్ ద్వారా కలుస్తూ ఉంటారు. 18 నుంచి 49 వయస్సుకల వారిలో అత్యధిక శాతం మంది యుట్యూబ్‌ని చూస్తున్నారు. ప్రతి ఇంట్లో టివి దానికి కేబుల్ కనెక్షన్ ఉంటుంది .. కానీ కేబుల్ టివి కంటే ఎక్కువగా యుట్యూబ్‌నే ఎంచుకుంటున్నారు. అంటే భవిష్యత్‌లో టెలివిజన్స్ చానల్స్‌ను యుట్యూబ్‌లాంటి వీడియో స్ట్రీమింగ్ సైట్స్ వెనక్కి నెట్టేస్తాయి. ఒక విధంగా ఇంటర్నెట్ ముఖ్యంగా స్మార్ట్ ఫోన్స్ టివిని కనుమరుగు చేయవచ్చు.

## ఫేస్‌బుక్‌నే అత్యధికంగా ...

ప్రస్తుతం సోషల్ మీడియా సైట్స్‌లో అత్యధిక శాతం మంది ఫేస్‌బుక్‌లోనే ఉంటున్నారు. సోషల్ మీడియా సైట్ అంటే ఫేస్‌బుక్ అనే అర్థం రావడం వల్లనే ఇది జరుగుతుంది. అనేక మంది నెటిజన్స్ ఇతర సైట్స్‌లో కూడా ఉంటున్నారు. అక్కడ కూడా ఒకరినొకరు కలవవచ్చు. యుట్యూబ్, గూగుల్‌ను కాదని కూడా కొన్ని సందర్భాల్లో ఫేస్‌బుక్ నెంబర్ వన్ స్థానంలోకి వస్తుంది.

## అసక్తికరంగా ఉండే మరికొన్ని విషయాలు ...

సోషల్ మీడియా వెబ్‌సైట్స్‌లోకే ఆన్‌లైన్ డేటింగ్ వెబ్‌సైట్స్ కూడా వస్తాయి. ఆన్‌లైన్‌లో డేటింగ్‌కు Adult FriendFinder, OkCupid, Ashley Madison, Tinder, and Badoo .. వంటి పలు సైట్స్ ఉన్నప్పటికి Badoo సైట్ బాగా వాడుకలో ఉంది.

పెద్ద స్థాయిలో ఉండే కమ్యూనిటీస్ కోసం బెస్ట్ సోషల్ నెట్‌వర్కింగ్ వెబ్‌సైట్‌గా "Reddit" ప్రాచుర్యాన్ని పొందిండి. 36 మిలియన్‌కు పైగానే యూసర్స్ ఇందులో ఉన్నారు. కేవలం ఇందులో కమ్యూనిటీస్‌గా ఉండే సంఖ్య 8 లక్షలకు పైగానే.

సోషల్ మీడియాలో ఉన్న పవర్ ఏమిటంటే ఎండ్ యూసర్‌కు పూర్తి స్వేచ్ఛనిస్తుంది. అయితే ఇది చాలా ప్రమాదకరం కూడా. చేతిలో కీబోర్డ్ ఉందని ఏదంటే అది రాస్తే కూడా ఇబ్బందులో పడవచ్చు. అలాగే మన పోస్టులు కూడా ఇతరుల మన్ననలు పొందేలా ఉండాలి. మన అసహనాన్ని ప్రదర్శించకుండా, చెప్పాలనుకున్నది చక్కగా వివరించాలి లేదంటే ఎటువంటి పోస్టులు చేయకూడదు.

యువతకు సోషల్ మీడియాను సెక్యూర్డ్‌గా ఉపయోగించడం తెలియక ఇబ్బందుల్లో పడుతున్నారు. పాస్‌వర్డ్ మొదలుకుని ప్రతి దాన్ని జాగ్రత్తగా గమనిస్తూ మీ అక్కౌంట్‌ని నిర్వహించాలి.

సోషల్ మీడియాలో అనేక మంది యూసర్స్ ఉంటున్న కారణంగా అక్కడ విపరీతమైన స్పామ్ పోస్ట్ అవుతుంది. అనేక మంది అవేవో లింక్స్ అనుకుని క్లిక్ చేస్తుంటారు. దీంతో వీరు క్లిక్ చేసిన స్పామ్ వారి స్నేహితుల లిస్ట్‌లో ఉన్న వారికి కూడా వెళ్లుతుంది. సోషల్ మీడియాను చాలా జాగ్రత్తగా ఉపయోగించాలి.

RI RUBBY INDUSTRIES
WIDE RANGE OF ALL BRANDED DIGITAL CAMERA PARTS & ACCESSORIES SALES & SERVICE
SONY Nikon SAMSUNG Panasonic Metz PENTAX FUJI
HOYA SLIK Canon JVC Kodak Lowepro SanDisk

Mfg. Import & Export Digital Still Camera Mini DV 3 C.C.D & Professional Camera, Spare Parts & Accessories

17/5, Kucha Choudhary Photo Market, Opp : SBI Bank, Chandni Chowk, Delhi - 110 006
Ph : 011-41569486, Cell : 09250642820, 09990956486, 9643485059
For Dealers enquiry Contact : 09250642820; Web : www.rubbyind.com

✍ యాప్స్ .. యాప్స్.. నేడు ప్రతి ఒక్కరి నోటి నుంచి వస్తున్న మాట. స్మార్ట్ ఫోన్స్ వాడకం పెరగడంతో నేడు అనేక పనులను స్మార్ట్‌ఫోన్స్ ద్వారానే పూర్తి చేస్తున్నారు. ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్‌తో పనిచేసే అనేక ఫోన్లు మార్కెట్లోకి వెల్లువలా వచ్చి పడుతున్నాయి. రూ. 4000 నుంచే మంచి కాన్ఫిగరేషన్ కలిగిన స్మార్ట్‌ఫోన్లు వాడుకలోకి రావడంతో అనేక మంది స్మార్ట్‌ఫోన్లను కొనుగోలు చేస్తున్నారు. ప్రతి అవసరానికి యాప్స్ రావడంతో .. ఈ యాప్స్‌ను ఉపయోగించడం కోసం మొబైల్‌ను కొనుగోలు చేయడం వాటిని ఉపయోగించడం చేస్తున్నారు. ఇటీవల బాగా ప్రాచుర్యాన్ని పొందిన వాట్సాప్ గురించి తెలిసిందే. ఆన్‌లైన్‌లో ప్రతి అవసరానికి యాప్స్ ఉన్నాయి. అత్యధిక శాతం ఉపయోగిస్తున్న మొబైల్ ఆపరేటింగ్ సిస్టమ్ అండ్రాయిడ్ కావడం వలన, దీని కింద పనిచేసే యాప్స్ అనేకం వాడుకలోకి వచ్చాయి. లక్షల కొద్ది యాప్స్ గూగుల్ ప్లే స్టోర్‌లో లభిస్తున్నాయి. కానీ వీటినుంచి ఉపయోగపడే యాప్‌ను సెలెక్ట్ చేసుకోవడం కష్టమే. అందుకే ముఖ్యమైన అండ్రాయిడ్ యాప్స్ గురించి ప్రతి మాసం వివరంగా తెలుసుకుందాం.




# టాస్క్ & టైమ్ మేనేజ్ మెంట్ యాప్స్


✍ ప్రస్తుతం ప్రతి ఒక్కరు బిజీనే. పనులను సులువు చేసి పెట్టే టెక్నాలజీ వచ్చినప్పటికీ, ప్రతి దానికి కూడా పరుగు పెడుతూనే ఉండాలి. అనేక మంది ఉదయం లేచినప్పటి నుంచి పడుకునే వరకు ప్రతిదీ ప్లానింగ్ చేసుకుంటూ ఉంటారు. అలాగే మరుసటి రోజు చేయాల్సిన పనులను కూడా ముందే నోట్ చేసుకుని గుర్తు పెట్టుకుంటున్నారు.

### ఈ యాప్స్‌తో మీ ప్లానింగ్ ఇలా ...


టెక్నాలజీ ముఖ్యంగా స్మార్ట్ ఫోన్స్ వచ్చిన తర్వాత మెమోరీ తగ్గిందనే చెప్పాలి. అనేక పనులను మనం మర్చి పోకుండా ఉండటం కోసం, అలాగే మన పనుల్ని మనకు రిమైండ్ చేయడం కోసం అండ్రాయిడ్ యాప్స్‌ను ఉపయోగించే పరిస్థితి ఉంది. అనేక మంది ఈ యాప్స్ ద్వారా డైలీ షెడ్యూల్‌ను, ప్లానింగ్‌ను చక్కగా చేసుకుంటున్నారు. ఈ యాప్స్‌ను సరిగ్గా ఉపయోగించడం ద్వారా మీ డే ప్లానింగ్‌ను సరిగ్గా చేసుకోవచ్చు. వీటి ద్వారా మీరు చేసే పనులను గుర్తు పెట్టుకుని వచ్చే రిమైండర్స్ ద్వారా పనులను వేగంగా చేసుకోవచ్చు. గతంలో డైరీని ఉపయోగించేవారు... కానీ నేడు యాప్స్‌ను ఉపయోగిస్తున్నారు.

1. Evernote ... ఈ యాప్ అండ్రాయిడ్, ఐఓఎస్ .. రెండింటిలోను పనిచేస్తుంది. ఎవ్వర్‌నోట్ కార్పొరేషన్ తయారు చేసిన ఈ యాప్ చాలా చక్కగా ఉపయోగపడుతుంది. ఈ యాప్ ద్వారా మీ షెడ్యూల్స్‌ను, అలాగే మీ ప్లానింగ్‌ను సమర్ధవంతంగా చేసుకోవచ్చు. మనం చేసే పనులను బట్టి పలు చోట్ల పలు విషయాలు జరుగుతుంటాయి. వీటిని కూడా నోట్ చేసుకుంటూ అలాగే మీరు చేయాల్సిన వాటిని కూడా నోట్ యాప్ ద్వారా ప్లానింగ్ చేసుకోవాలి.

2. OneNote Mobile ... మైక్రోసాఫ్ట్‌కు చెందిన ఈ ఓన్‌నోట్ ప్రొగ్రామ్ డెస్క్‌టాప్‌లలో కూడా బాగా ప్రాచుర్యాన్ని పొందింది. ఇప్పుడు మొబైల్‌లో కూడా బాగా వాడుకలోకి వచ్చింది. ముఖ్యమైన వాటి గురించి నోట్ చేసుకోవడం, అలాగే మనం చేసే ప్రాజెక్ట్‌లకు సంబంధించిన కీలక విషయాలను మర్చిపోవచ్చు .. వాటిని నోట్ చేసుకోవడం. ఈ విషయాలను ఇతరులతో కూడా షేర్ చేసేకోవాలంటే వారితో షేర్ చేయడం, మన



దైనందిన పనులన్నింటిని కూడా దీని ద్వారా ప్లాన్ చేసుకోవడం .. ఇలా అనేక పనులను దీని ద్వారా సులువుగా ప్లానింగ్ చేసుకునే వీలుంది. సింపుల్‌గా చెప్పాలంటే ఈ టాస్క్‌మేనేజింగ్, అర్గనైజర్ యాప్స్ పర్సనల్ సెక్రటరీగా పనిచేస్తాయని చెప్పాలి.





3. Remember The Milk ... ఇది వెబ్‌బేస్డ్ టాస్క్ & టైమ్ మేనేజ్‌మెంట్ యాప్‌గా చెప్పవచ్చు. అయితే ఈ యాప్‌ను ఆన్‌లైన్‌లోనే కాకుండా ఆఫ్‌లైన్‌లో కూడా ఉపయోగించుకోగలం. ఈ యాప్ ద్వారా డైలీ ప్లానింగ్ కరెక్ట్‌గా చేసుకునే వీలుంది. మన టాస్క్‌లను మేనేజ్ చేసుకోవడం.. అంటే టాస్క్‌లను అర్గనైజ్ చేసుకుంటూ, అలాగే టాస్క్‌ల రిమైండర్స్ ఇచ్చుకుంటూ ఉండాలి. ఇక్కడ రిమైండర్స్ ఎందుకనే దానికి ఒక ఉదాహరణను చెప్పుకుందాం. మనం పని ఒత్తిడిలో ముఖ్యమైన వారికి ఫోన్ చేయడం మర్చిపోతుంటాం. ఇటువంటి వాటిని గుర్తు చేయడం కోసం రిమైండర్స్ అవసరం. ఒకసారి ముఖ్యమైన ఫోన్‌ను మర్చిపోవడం ద్వారా చాలా ఇబ్బందిపడాల్సి వస్తుంది.

4. OneNote Mobile ... గూగుల్ సంస్థ అందిస్తున్న యాప్. దీని ద్వారా మీ టాస్క్‌లను మేనేజ్ చేసుకోవడం, ప్లానింగ్ చేసుకోవడం చేయగలం. గూగుల్ టాస్క్ , గూగుల్ క్యాలెండర్‌లోనే ఇంటిగ్రేట్ అయి ఉంటుంది. ఈ యాప్ ఆఫ్‌లైన్‌లో కూడా పనిచేస్తుంది. టాస్క్‌లను మేనేజ్ చేయడం, ముఖ్యవిషయాలను నోట్ చేసుకోవడం, ప్లానింగ్ చేసుకోవడం .. వంటి పనులన్నింటిని కూడా సులువుగా చేయగలం.

5. OneNote Mobile ... ఈ యాప్ కూడా చాలా అద్భుతంగా పనిచేస్తుంది. టాస్క్‌లను ప్లానింగ్ చేసుకోవడం, రిమైండర్స్ పొందడం వంటివన్నీ చేయగలం. ఆటోమేటిక్‌గా డైలీ ప్లానింగ్‌ను గుర్తు చేస్తుంటుంది. టైమ్‌తో కూడిన రిమైండర్స్ ఇవ్వడం వంటివి చేయగలం.

## ఇంకా అనేక ఇతర యాప్స్ కూడా ...

ఇక్కడ ముఖ్యమైన యాప్స్‌ను మాత్రమే అందించాం. ఇంకా అనేక యాప్స్ ఉన్నాయి. టాస్క్‌మేనేజ్‌మెంట్ & టైమ్ మేనేజ్ మెంట్ యాప్సే కాకుండా ఇంకా అనేక ఇతర యాప్స్‌ను గత సంచికలో వివరంగా అందించాం. గూగుల్ ప్లే స్టోర్‌ని ఓపెన్ చేసిన వెంటనే కొన్ని లక్షల కొద్ది యాప్స్ కన్పిస్తుంటాయి. వీటి నుంచి చక్కగా పనిచేసే మంచి యాప్స్‌ను తీసుకోవడం కష్టమే. అందుకే ప్రతి విభాగానికి చెందిన పలు యాప్స్‌ను




తెలియచేస్తున్నాం. టాస్క్ మేనేజ్‌మెంట్‌లో ఉపయోగపడే పలు ఇతర యాప్స్ గురించి...


Wunderlist అనేది క్లౌడ్ బేస్డ్ టాస్క్ మేనేజ్‌మెంట్ యాప్. దీని ద్వారా కూడా టాస్క్‌లను మేనేజ్ చేయగలం. అయితే నెట్ కనెక్షన్ తప్పకుండా ఉండాలి. Conqu అనేది మరొక శక్తివంతమైన టాస్క్ మేనేజింగ్ యాప్‌గా చెప్పకోవాలి. పలు రకాల ముఖ్యమైన విషయాలను, నోట్స్‌ను, చేయాల్సిన పనులను ట్రాక్ చేయడంలో Toodledo ఈ యాప్ కూడా ఉపయోగపడుతుంది. టాస్క్ మేనేజ్ మెంట్ అప్లికేషన్‌లో ఉపయోగపడే మరో యాప్ Todoist . దీన్ని ద్వారా (Producteev) కూడా సులువుగా టాస్క్‌లను మేనేజ్ చేసుకోగలం.

ఇక్కడ చెప్పుకున్న ఈ యాప్స్ అన్నింటిని కూడా గూగుల్ ప్లే స్టోర్ నుంచి పొందగలం. ప్లేస్టోర్‌లోకి వెళ్లి పేరుతో సెర్చింగ్ చేస్తే వెంటనే అ యాప్ డిస్‌ప్లే అవుతుంది. యాపిల్ యాప్స్ స్టోర్ నుంచి ఐఫోన్‌లో చేసే యాప్స్‌ను పొందగలం. చాలా వరకు ముఖ్యమైన యాప్స్ అన్నీ కూడా అండ్రాయిడ్, ఐఓఎస్ ఆపరేటింగ్ సిస్టమ్స్ రెండింటిలోను పనిచేస్తాయి.

✍ విండోస్‌లో అనేక షార్ట్‌కట్స్ ఉంటాయి. వీటిలో కొన్ని తరుచుగా ఉపయోగిస్తాం. వీటిని గుర్తుపెట్టుకోవడం ద్వారా పనులు వేగంగా పూర్తిచేయగలం. విండోస్‌లోని కొన్ని ముఖ్యమైన కీస్ గురించి. విండోస్ కీని ప్రతి షార్ట్‌కట్‌కి ఇక్కడ ఇచ్చాం గమనించలరు.

| | |
|---|---|
| Win+D | : Hides all windows. Hit again to restore windows. |
| Win+E | : Opens Windows Explorer. |
| Win+R | : Opens the Run window. |
| Win+L | : Locks the desktop. |
| Win+Up | : Maximizes the current window. |
| Win+Down | : Minimizes the current window. |
| Win+Left: | Docks the current window to the left. |
| Win+Right | : Docks the current window to the right. |
| Win+# | : Switches to the corresponding program in taskbar. |
| Win+A | : Opens the Action Center (notifications and quick settings). |
| Win+C | : Activates Cortana listening mode. |
| Win+I | : Opens the Settings app. |
| Win+Tab | : Opens the task view, showing all open programs and making it easy to switch to the one you need. |

# లెర్నింగ్ వెబ్ సైట్స్ గురించి తెలుసుకుందాం...!




✍ నాలెడ్జి, స్కిల్స్ ప్రతి వ్యక్తికి చాలా అవసరం. నాలెడ్జిని పెంచుకోవడం కోసం, తెలియని విషయాలను తెలుసుకోవడం కోసం ఇది వరకు పుస్తకాలను చదవడం, శిక్షణా సంస్థలలో చేరడం, విద్యావంతులతో శిక్షణను ఇప్పించుకోవడం ఇలా పలు పనలు చేసేవారు. ప్రస్తుతం టెక్నాలజీ వచ్చిన తర్వాత నాలెడ్జిని పెంచడం కోసం అనేక వెబ్ సైట్స్ ఎంతగానో దోహదపడుతున్నాయి. ఆన్‌లైన్‌లో ఇప్పటివరకు కొన్ని వేల వెబ్ సైట్స్ డేటాను ఇస్తుంటాయి. కానీ వీటిలో బాగా ప్రాచుర్యాన్ని పొందిన వెబ్ సైట్స్ తక్కువగా ఉంటాయి. అటువంటి వెబ్ సైట్స్ గురించి, మీకు విజ్ఞానాన్ని అందించే వెబ్ సైట్స్  గురించి తెలుసుకుందాం.

ఆన్‌లైన్‌లో అనేక విషయాల గురించి తెలియచేసే వెబ్ సైట్స్ ఉంటాయి. కానీ ప్రత్యేకంగా స్కిల్ డెవలప్‌మెంట్ కోసం, నాలెడ్జిని పెంచుకోవడం ఉపయోగపడే లెర్నింగ్ వెబ్ సైట్స్ కూడా ఉంటాయి. ముఖ్యమైన వాటి గురించి ...

Platzi (courses.platzi.com) ...

వెబ్‌డిజైనింగ్ , డెవలప్‌మెంట్, ఇంటర్‌ఫేస్ డిజైనింగ్, సర్వర్ అడ్మినిస్ట్రేషన్ .. తదితర కోర్సులను లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ప్రాక్టికల్‌గా తెలుసుకోవాలంటే ఈ వెబ్ సైట్ ఉపయోగపడుతుంది. ఆన్‌లైన్ ద్వారా అనేక మంది శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. ఇంటర్నెట్ బ్యాండ్ విడ్త్ బాగున్న కారణంగా వేగంగా లైవ్ స్ట్రీమింగ్ జరుగుతుంది. దీంతో క్లాస్‌లో ఉండి వింటున్న అనుభూతి కలుగుతుంది. దీని వల్లనే నేడు అనేక సంస్థలు ఆన్‌లైన్ ద్వారానే కోచింగ్‌ను ఇస్తున్నాయి. పైన చెప్పుకున్న వెబ్ సైట్ ద్వారా బిజినెస్, మార్కెటింగ్, డిజైనింగ్ & డెవలప్‌మెంట్‌కు సంబంధించిన అంశాలపై ప్రాక్టికల్‌గా శిక్షణను అందిస్తున్నారు.


Skywork (skywork.tv) ...

డిజైనర్స్, ఇల్లస్ట్రేటర్స్‌కు, 3డి మాడలర్స్, యానిమేటర్స్‌కు, క్రియేటివిటినీ కలిగి మీడియావర్క్‌లు చేసే వారికి ఉపయోగపడే విధంగా శిక్షణ కావాలంటే ఈ వెబ్ సైట్ ఉపయోగపడుతుంది. ఇక్కడ కూడ పలు ప్రాజెక్ట్‌లను లైవ్ స్ట్రీమింగ్ ద్వారా నేర్పించడం జరుగుతుంది. వీటితో పాటుగా ఇతర లైవ్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్స్ ఈ కింది విధంగా ఉన్నాయి.

LiveCoding (livecoding.tv) – డెవలపర్స్ ద్వారా కోడింగ్‌ను నేర్చుకోవాలంటే ఈ సైట్ ఉపయోగపడుతుంది.

Twitch for Creatives  ( www.twitch.tv/directory/game/Creative) – ఆర్టిస్ట్‌లకోసం ఉపయోగపడే వెబ్ సైట్

Creative Live (creativelive.com) – పలు రకాల కోర్సులను నేర్చుకోవడానికి ఉపయోగపడే ప్లాట్‌ఫామ్.



లాంగ్వేజీలను నేర్చుకోవడానికి అనేక యాప్స్ అందుబాటులోకి వచ్చాయి. ఆన్‌లైన్‌లో ఇది వరకు చెప్పుకున్నట్టు పలు రకాల బుక్స్ ఉంటాయి. ఈ బుక్స్ ఇతర లాంగ్వేజీలలో ఉంటే వాటిని డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత వాటిని ఇంగ్లీషు సబ్‌టైటిల్స్‌తో ఉంచడం వలన ఇతర లాంగ్వేజీలను కూడా మనం నేర్చుకోవచ్చు.

Interlinear books (interlinearbooks.com) ... లాంగ్వేజీ లెర్నింగ్‌లో ఉపయోగపడే వెబ్‌సైట్స్‌లో ఇది ఒకటి. కేంబ్రిడ్జికి చెందిన విద్యార్థి దీన్ని నిర్వహిస్తున్నాడు.

Lang-8 (lang-8.com) ... ప్రపంచవ్యాప్తంగా అనేక లాంగ్వేజీలు వాడుకలో ఉన్నాయి. పలు లాంగ్వేజీలు నేర్చుకోవడం మంచిదే. ఆన్‌లైన్‌లో వేరు, వేరు లాంగ్వేజీలను తెలిసిన అనేక మంది కలిపే వెబ్‌సైట్. దీని ద్వారా ఒకరికొకరు బాషా పరిజ్ఞానాన్ని ఇచ్చి, పుచ్చుకోవడం జరుగుతుంది. మనకు ఇంగ్లీషు తెలియడం ద్వారా ఇతర లాంగ్వేజీలను దీని సహాయంతో నేర్చుకోవచ్చు. "myhappyplanet.com, www.openculture.com/freelanguagelessons" .. అనే మరో రెండు వెబ్‌సైట్స్ కూడా లాంగ్వేజీ డెవలప్‌మెంట్‌కు ఉపయోగపడతాయి.

Dave Conservatoire (daveconservatoire.org) మ్యూజిక్ నేర్చుకోవాలనుకునే వారికి ఉపయోగపడే వెబ్‌సైట్ ఇది. ఇందులో ఉచితంగానే మ్యూజిక్‌ను నేర్పిస్తారు.

నోట్ : ఇక్కడ చెప్పే లెర్నింగ్ వెబ్‌సైట్స్‌లో కొన్ని వీడియోలు , కొన్ని బుక్స్ ద్వారా, కొన్ని లైవ్‌స్ట్రీమింగ్ ద్వారా .. ఇలా పలు రూపాల్లో శిక్షణ ఉంటుంది. అయితే ప్రతి ఒక్కరు వాటిని ప్రాక్టికల్‌గా అప్లై చేస్తేనే ఫలితం ఉంటుంది. ప్రాక్టీస్ అనేది చాలా ముఖ్యమనేది గుర్తు పెట్టుకోవాలి.

మ్యూజిక్ & ఆర్ట్‌ని నేర్పించే మరికొన్ని వెబ్‌సైట్స్ కింది విధంగా ఉన్నాయి.

Ctrlpaint.com -- డిజిటల్ పెయింటింగ్ నేర్పిస్తుంది.

Artgraphica.net -- స్కెచ్చింగ్, డ్రాయింగ్ , పెయింటింగ్‌ను ఈ వెబ్‌సైట్ నేర్పిస్తుంది.

Howtoplaypiano.ca -- మ్యూజిక్ , పియానోను నేర్పించడంలో ఈ సైట్ ఉపయోగపడుతుంది.

Make and Sell

సొంతంగా పదిమందికి ఉపయోగపడే వాటిని తయారు చేసే ఆసక్తి వుంటే వాటిని ఆన్‌లైన్‌లో సేల్ చేయడం కష్టమేమి కాదు. అనేక ప్లాట్‌ఫామ్స్ ద్వారా మీ ఉత్పత్తులను అమ్ముకోవచ్చు. అందుకే పలు రకాల ఉత్పత్తులను తయారుచేసే స్కిల్స్‌ను పెంచుకోండి. వీటితో పాటు ఆన్‌లైన్‌లో ఉండే ప్రాజెక్ట్‌లను పూర్తి చేసే స్కిల్స్ ఉంటే సంపాదన సులువు అవుతుంది. ఇటువంటి విషయాల గురించి ఇదే సంచికలో ఆన్‌లైన్

## డ్రాయింగ్‌ను నేర్పించే వెబ్‌సైట్స్

డ్రాయింగ్ నేర్చుకోవాలని ప్రతి ఒక్కరికి ఆసక్తిగానే ఉంటుంది. కానీ నేర్చుకోవడం ఎలా..? దీని కోసం ఆన్‌లైన్‌లో ప్రత్యేకంగా కొన్ని వెబ్‌సైట్స్ ఉన్నాయి. వీటి ద్వారా సులువుగా డ్రాయింగ్ నేర్చుకోగలరు. మీరే సొంతంగా డ్రాయింగ్ నేర్చుకునేలా ఈ వెబ్‌సైట్స్ ఉపయోగపడతాయి.

1. How to draw it - howtodrawit.com
2. Draw space - drawspace.com
3. Rate my drawings - ratemydrawings.com
4. Draw Sketch - drawsketch.about.com
5. Drawing now - drawingnow.com
6. Drago art - dragoart.com
7. How-to-draw-cartoons-online.com
8. Deviantart.com



ఆర్ట్ & డిజైనింగ్ అంటే అందరు ఇష్టపడతారు. వీటికి సంబంధించి ఆసక్తి ఉన్న వారి కోసం మరింత క్రియేటివిటీతో స్కిల్స్‌ను అందించడం కోసం ఈ వెబ్‌సైట్ ఉపయోగపడుతుంది. అనేక మంది అర్టిస్టులు, ఎడ్యుకేటర్స్, ఇంజనీర్స్ ఈ సైట్ ద్వారా కలుస్తూ నాలెడ్జిని షేర్ చేసుకుంటారు.

ఇక్కడ ఇచ్చిన ఈ వెబ్‌సైట్స్ ద్వారా మీరే సొంతంగా డ్రాయింగ్ నేర్చుకునే వీలు ఉంటుంది. ఇవి కాకుండా మరో ముఖ్యమైన వెబ్‌సైట్ youtube. దీని ద్వారా అనేక ఉచిత వీడియోల ద్వారా డ్రాయింగ్‌ను ప్రాక్టికల్‌గా చేస్తూ నేర్చుకోవచ్చు.







ఎర్నింగ్స్ వ్యాసంలో వివరించాం.

Craftsy -- (craftsy.com/classes)

పలు రకాల టాస్క్‌లను పూర్తి చేయాడం ఎలా..? కొత్త ఐడియాస్‌తో వేటినైనా తయారు చేయడం ఎలా..? ఇలా పలు రకాల విషయాలను తెలియచేయడం కోసం ఆన్‌లైన్‌లో పలు వెబ్‌సైట్స్ ఉన్నాయి. ఆన్‌లైన్‌లో ఉండే వాటిని చూసి మనమే సొంతంగా తయారుచేయవచ్చు. ఇటువంటి అనేక ప్రాజెక్ట్‌లు ఆన్‌లైన్‌లో ఉ



ంటాయి. దీన్నే "Do it yourself (DIY) అంటారు. DIY స్కిల్స్‌ను పెంచుకోవడం ఎంతైనా అవసరం. 8 మిలియన్ మెంబర్స్‌తో ఆన్‌లైన్ క్రాఫ్టింగ్ వెబ్‌సైట్‌గా ఇది ప్రాచుర్యాన్ని పొందింది. 2 లక్షలకు పైగానే ఐడియాస్ ఇందులో ఉన్నాయి. వీటిని అర్థం చేసుకోవాలి. ప్రాక్టికల్‌గా అప్లై చేస్తే పలితం ఉంటుంది. ప్రాక్టికల్‌గా చేయడానికి వీలుండే అనేక టాస్క్‌లను ఆన్‌లైన్‌లో చూస్తూ సొంతంగా తయరుచేసేలా మనం నాలెడ్జిని పెంచుకోవాలి. దీని వలన అనేక ప్రాజెక్ట్‌లను చేస్తూ ఆన్‌లైన్‌లో సేల్‌కు ఉంచడం ద్వారా




డబ్బులు గడించవచ్చు. "Youtue, Etsy .. వంటి సైట్స్‌లో కూడా ఇటువంటి DIY ప్రాజెక్ట్‌లు ఉంటాయి.

DIY స్కిల్స్‌ను అందించడంలో craftster.org, https://learn.adafruit.com .. వంటి వెబ్‌సైట్స్ కూడా ఉపయోగపడతాయి.

Computer Science Student Network (CS2N) (cs2n.org)

రోబోటిక్స్ గురించి తెలుసుకోవాలని, నేర్చుకోవాలని ఆసక్తి ఉంటే ఈ వెబ్‌సైట్ ఉపయోగపడుతుంది. ప్రముఖ కార్నెగీ మెలాన్ యూనివర్సిటీ దీన్ని అందిస్తుంది. ఈ యూనివర్సిటీ Defense Advanced Research Projects Agency (DARPA) తో కలిసి రోబోటిక్స్‌ను అందిస్తుంది.

సైన్స్ & టెక్నాలజీ ...

సైన్స్ & టెక్నాలజీ గురించి తెలుసుకోవాలనుకునే వారికి https://collaboratory.airforce.com/ ఈ వెబ్‌సైట్ ఉపయోగపడుతుంది. దీనితో పాటుగా ఇంకా పలు ఇతర వెబ్‌సైట్స్ టెక్నాలజీ గురించి తెలియచేస్తున్నాయి. ఈ సైట్స్‌లో (www.nature.com/scitable) కూడా అనేక మంది కలిసి నాలెడ్జిని షేర్ చేసుకోవడం జరుగుతుంది.

సైన్స్ , టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ .. వంటి సబ్జెక్ట్‌లకు సంబందించిన సమాచారం " https://nsdl.oercommons.org లో లబిస్తుంది.

మేధావులతో యాక్సస్ పొందాలంటే ...

ఆన్‌లైన్ అనేక మందిని కలుపుతుంది. మనుస్సు ఉంటే మార్గం ఉంటుంది. ఆన్‌లైన్ ద్వారా నోబెల్ ప్రైజ్ విన్నర్స్‌ను కూడా కలవచ్చు.

## About RUN Commands

1. [application name]

Generally, many applications can be opened simply using the application name, for example Firefox, Excel, or Wordpad. Sometimes, the command to open an application is not intuitive, for example to open Microsoft Word, you have to type winword. Find out the suitable commands for opening the applications you use most by trial and error or simply set them up manually.

2. shutdown or logoff

To restart, type shutdown -r into the text field and hit Enter.

3. control panel

4. taskmgr - To launch the Task Manager.

5. osk - Launches the on screen keyboard.

6. desk.cpl - Will open display properties.


7. control keyboard or control mouse or control printers

To access the respective properties.

8. appwiz.cpl

Quickly access Add/Remove Programs.

9. cleanmgr - To launch the disk cleanup utility.




అయితే  మనం ఇతరుల సమయం వృధా కాకుండా నాలెడ్జిని షేర్ చేసుకోవడం, సందేహాలు అడగటం చేయాలి. అంతే కానీ అనవసర విషయాలు చర్చకు పెట్టకూడదు.

ప్రముఖులతో, ఉన్నత స్థాయి ఆలోచనలు కలిగిన వారు, ప్రముఖ స్కాలర్స్‌తో కలవాలంటే "floatinguniversity.com వెబ్‌సైట్ ఉపయోగపడుతుంది. ఈ వెబ్‌సైట్ bigthink.com అనే వెబ్‌సైట్ వారు నిర్వహిస్తున్నారు. బిగ్ థింక్ అనేది నాలెడ్జి షేరింగ్‌కు ఉపయోగపడే సోషల్ మీడియా సైట్.

గూగుల్ టాక్స్ ...

https://www.youtube.com/user/AtGoogleTalks

బెస్ట్ థింకర్స్, జీవితంలో విజయం సాధించిన ప్రముఖులతో మాటా మంతీ కలపాలంటే గూగుల్ టాక్స్ ఉపయోగపడుతుంది. యుట్యూబ్‌లో కూడా అనేక మంది ప్రముఖుల సందేశాలు లభిస్తాయి.

స్ఫూర్తిని, సందేశాన్ని ఇచ్చే అనేక వీడియోస్‌ను పొందాలంటే gapminder.com, https://www.reddit.com/r/lectures/ .. వంటి వెబ్‌సైట్స్‌ను బ్రౌజింగ్ చేయండి.

టెక్నాలజీని సరిగ్గా ఉపయోగిస్తున్నారా...

ఆన్‌లైన్‌లో ప్రతి దానికి సమాధానం ఉంటుంది. కానీ సరిగ్గా వినియోగించుకునే వారు లేరు. నెగిటివ్‌గానే అనేక మంది ఉపయోగిస్తున్నారు. ప్రతి ఒక్కరికి నాలెడ్జిని పెంచే అనేక వెబ్‌సైట్స్ ఇక్కడ ఇచ్చాం. వీటిలో లభించే సమాచారం ద్వారా నాలెడ్జిని, స్కిల్స్‌ను పెంచుకోవచ్చు. ఇవే కాకుండా facebook, twitter, yotube ..వంటి వెబ్‌సైట్స్ కూడా నాలెడ్జిని అందిస్తున్నాయి.

సోషల్ మీడియానే ఉత్తమం ... సోషల్ మీడియాలోనే ముఖ్యమైన సైట్స్‌ను సరిగ్గా ఉపయోగిస్తే పెద్ద మొత్తం నాలెడ్జి షేరింగ్ జరుగుతుంది. అనేక మంది ప్రత్యేకంగా పేజీలను ఉంచి నాలెడ్జిని పోస్ట్ చేస్తున్నారు. కానీ మనమే చూడం. అనేక మంది ఫేస్‌బుక్ యూసర్స్, ఫేస్‌బుక్ ద్వారా సమయాన్ని వృదా చేస్తున్నారే తప్ప మంచికి ఉపయోగించడం లేదు.

యుట్యూబ్ .. వంటి స్ట్రీమింగ్ సైట్స్‌లో కూడా వీడియో డేటా పెద్ద మొత్తంలో ఉంటుంది. కావున ఇంటర్నెట్‌ను సరిగ్గా ఉపయోగించుకునే ప్రయత్నం చేయగలరు. అప్పుడే నాలెడ్జి పెరిగి, దానితో పాటుగా మీలో ఉండే స్కిల్స్ మరింతంగా పెరిగి, జీవన పయనంలో ఉన్నత శిఖరాలు అదిరోహిస్తారు.



# 10 ఉపయోగపడే విండోస్ టూల్స్



✍ విండోస్ 7 , విండోస్ 8, విండోస్ 10 ఇలా ఏదేని ఆపరేటింగ్ సిస్టమ్ ఉపయోగిస్తున్నప్పటికీ విండోస్‌లోనే పలు రకాల టూల్స్ డిఫాల్ట్‌గా వస్తాయి. కానీ చాలా వరకు మనం వీటిని ఉపయోగించకుండానే, ఆన్‌లైన్‌లో ఇతర టూల్స్ కోసం సెర్చింగ్ చేస్తూ ఉంటాం. విండోస్ టూల్స్ గురించి తెలుసుకోవడం ద్వారా మీరు నిత్యం చేసే పలు రకాల కంప్యూటింగ్ పనులు మరింత వేగంగాను, సులువుగాను పూర్తి అయ్యే అవకాశం ఉంది. కావున విండోస్‌లో లభించే టూల్స్‌ను విస్తరించకండి. ఎటువంటి టూల్స్ ఉన్నాయో తెలుసుకుని వాటిని ఉపయోగించే ప్రయత్నం చేయగలరు.

✍ కమాండ్ ప్రాంప్ట్ నుంచి విండోస్ ఎక్స్‌ప్లోరర్ వరకు అనేక టూల్స్ ఉన్నాయి. కమాండ్ ప్రాంప్ట్‌లో కొన్నింటిని నేరుగా కమాండ్‌ను టైప్ చేయడం ద్వారా పొందగలం. ఇదే సంచికలో ముఖ్యమైన 13 రన్ కమాండ్స్‌ను ఇచ్చాం. విండోస్‌లో లభించే ముఖ్యమైన టూల్స్ గురించి ఈ మాసం తెలుసుకుందాం.

## ఈ టూల్స్‌ను విస్మరించవద్దు ...

విండోస్ 10తో పాటుగా ఇది వరకు ఉన్న టూల్స్ మరింత సమర్ధవంతంగా తయారు అయ్యాయి. అనేక మంది బ్రౌజర్ అంటేనే క్రోమ్, ఫైర్‌ఫాక్స్‌ను ఉపయోగిస్తున్నారు. వీటితో పాటుగా ఇంటర్నెట్ ఎక్స్‌ప్లోరర్ కూడా అందుబాటులో ఉంది. లేటెస్ట్‌గా ఎక్స్‌ప్లోరర్ 11 అందుబాటులో ఉంది. ఇది చాలా చక్కగా పనిచేస్తుంది.

విండోస్ మీడియా సెంటర్, బ్యాకప్ & రీస్టోర్, అవుట్‌లుక్ ఎక్స్‌ప్రెస్, గేమ్స్ ఎక్స్‌ప్లోరర్ (విండోస్ గేమ్స్) ... వంటి పలు రకాల టూల్స్ విండోస్ 10 ఆపరేటింగ్ సిస్టమ్‌తో పాటు ఎంతో చక్కగా పనిచేస్తున్నాయి. ఉపయోగించే ప్రయత్నం చేయండి.


## అందుబాటులో 10 రకాల టూల్స్ ...


విండోస్ 10 ఆపరేటింగ్ సిస్టమ్‌తో పాటుగా అందుబాటులో ఉన్న 10 రకాల టూల్స్ గురించి ...

1. Searching the system ... సెర్చింగ్ గురించి ప్రతి ఒక్కరికి తెలిసిందే. అనేక మంది విండోస్ ఓఎస్‌లో ఫోల్డర్స్‌ను ఓపెన్ చేస్తూ , కావాల్సిన ఫైల్స్ కోసం సెర్చింగ్ చేస్తూనే ఉంటారు. కానీ శక్తివంతమైన సెర్చింగ్ ఫీచర్‌ను ఉపయోగించుకోరు. విండోస్ 10 లో ఈ ఫీచర్ మరింత చక్కగా ఉంది. ఈ పవర్‌ఫుల్ సెర్చింగ్‌ను స్టార్ మెనూ నుంచి యాక్సస్ చేయండి. దీని కోసం స్టార్ట్ మెనూ నుంచి డిస్‌ప్లే అయ్యే పాపప్ విండోలోని "Search - Show search box" ని సెలెక్ట్ చేసుకొండి.

2. Control panel ... సిస్టమ్ కాన్ఫిగరేషన్ చేయడంలో ముఖ్యంగా ఉండే కంట్రోల్ ప్యానెల్ గురించి విండోస్ యూసర్స్‌కు తెలిసే ఉంటుంది. సిస్టమ్‌ను కాన్ఫిగరేషన్ చేయడానికి ఉపయోగపడే అనేక టూల్స్ ఈ కంట్రోల్ ప్యానెల్‌లో లభిస్తాయి. సిస్టమ్‌కు ఏవేని ఇబ్బందులు ఉన్నా, రీస్టోర్ చేయాలన్నా, బ్యాకప్ చేయాలన్నా, అనవసరం ప్రొగ్రామ్స్ డిలీట్ చేయాలన్నా .. ఇలా అనేక రకాలా పనులకు సంబందించిన టూల్స్ ఇక్కడ ఉంటాయి.

3. Settings ... విండోస్ 8 నుంచి ప్రత్యేకంగా వేరు చేసి సెట్టింగ్స్‌ను విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్ అందిస్తుంది. ఇక్కడి నుంచే డివైజ్‌లను చూడటం, వాల్‌పేపర్‌ను పర్సనలైజ్ చేయడం, లాంగ్వేజీ సెట్టింగ్స్‌ను మార్చడం .. ఇలా పలు రకాల వాటిని ఇక్కడ






పొందగలరు.
దీన్ని ఓపెన్ చేయడానికి షార్ట్‌కట్ Windows key + i

4. Run Command... డాస్ ఉపయోగించే రోజుల్లో మనం అనేక కమాండ్స్‌ను గుర్తు పెట్టుకుని వాటిని టైప్ చేసావాళ్లం. కానీ ప్రస్తుతం అంతా గ్రాఫిక్ యూసర్ కావడం, అంతా క్లిక్ చేయడమే సరిపోతుంది. ప్రస్తుతం టచ్‌స్కీన్ టెక్నాలజీ వాలనటచ్ చేయడం ద్వారా కూడా పనులను చేస్తూ ఉన్నాం. విండోస్‌లో ప్రత్యేకంగా రన్ డయలాగ్ (కమాండ్ ప్రాంప్ట్) బాక్స్ ఉంది. ఇందులో నేరుగా కమాండ్స్‌ను ఎంటర్ చేయడం ద్వారా పలు రకాల టూల్స్‌ను పొందగలం. అనేక కమాండ్స్ ఉన్నాయి. ఈ సంచికలో కొన్ని కమాండ్స్ గురించి ఇచ్చాం. విండోస్ హెల్ప్ పేజీ నుంచి మొత్తం రన్ కమాండ్స్ లిస్ట్‌ను తీసుకుని ఉపయోగించండి.

5. Task Manager ... టాస్క్ మేనేజర్ మొత్తం అన్నిరకాల ప్రాసెస్‌లను & సర్వీస్‌లను డిస్‌ప్లే చేసి చూపిస్తుంది. కొత్త వెర్షన్స్‌లలో నేరుగా టాస్క్‌మేనేజర్‌ను పొందాలంటే "ctrl + shift + esc" అనే కీస్‌ను ప్రెస్ చేయాలి.

6. File explorer ... పాత వెర్షన్స్‌లలో విండోస్ ఎక్స్‌ప్లోరర్ అని పిలిచేవారు. ఫైల్ నావిగేషన్‌లో ఇది చాలా శక్తివంతంగా పనిచేస్తుంది. దీని పక్కన పెట్టి అనేక మంది థర్డ్‌పార్టీ యుటిలిటీస్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని చూస్తూంటారు. ఫైల్‌ఎక్స్‌ప్లోరర్ చాలా ఉపయోగకరమైంది. మీ ఫైల్ నావిగేషన్‌కు ఎంతో ఉపయోగకరం.

7. Command Prompt ... ఇప్పటికీ కమాండ్ ప్రాంప్ట్‌ను అవసరాన్ని బట్టి ఉపయోగిస్తుంటారు. ఇది విండోస్ 7లోను, లేటెస్ట్ విండోస్ 10లోను కూడా ఉంది. విండోస్ 7లో కమాండ్ Prompt ఉంటుంది. అదే విండోస్ 10లో అయితే విండోస్ సిస్టమ్ ఫోల్డర్‌లో ఉంటుంది.

8. Powershell ... ఆటోమేషన్ & కాన్ఫిగరేషన్ యుటిలిటీగా ఇది ఉపయోగపడుతుంది. సిస్టమ్ మేనేజ్‌మెంట్ కోసం విండోస్‌లోనే బిల్ట్ ఇన్ అయి ఉన్న స్క్రిప్టింగ్ లాంగ్వేజీ. కమాండ్ ప్రాంప్ట్‌లాగే ఉన్న, దానికంటే ఎక్కువగా ఇది పనిచేస్తుంది.దీని కోసం రన్ డయలాగ్ బాక్స్‌లో powershell అని టైప్ చేసి ఎంటర్ కీని ప్రెస్ చేయాలి.

9. Registry ... సిస్టమ్‌కు సంబందించిన పూర్తి వివరాలు రిజిస్ట్రీలో ఉంటాయి. సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్స్ అవసరాన్ని బట్టి రిజిస్ట్రీని కాన్ఫిగర్ చేస్తుంటారు. దీన్ని రన్ డయలాగ్ బాక్స్‌లో "regedit" అని టైప్ చేయడం ద్వారా పొందగలం.

10. Registry ... ల్యాప్‌టాప్ యూసర్స్‌కు ఈ మొబిలిటీ సెంటర్ టూల్ ఉపయోగపడుతుంది. ఒకే చోట నుంచే తరుచుగా ఉపయోగించే పలు రకాల ఫీచర్స్‌ను పొందగలం. సౌండ్, డిస్‌ప్లే, బ్యాటరీ వివరాలు, వైర్‌లెస్ కనెక్షన్, సింక్రోనైజేషన్ .. వంటివి. దీన్ని నేరుగా యాక్సస్ చేయాలంటే Windows key + x కీలను ప్రెస్ చేస్తే సరిపోతుంది.


# LAPTOPS & DESKTOPS - SALES & SERVICE

**SALES**

**Laptop Accessories & Spares**

- Laptop LCD Screens
- Hinges
- DVD R/W
- Batteries & Adaptors
- Mother Boards
- Key Boards etc.

**SERVICES**

**Chip Level Repair Lab for**

- Laptops
- Desktops
- Mother Boards
- UPS
- Moniters
- Data Recovery




**CONTACT FOR MORE DETAILS**

MODERN TECHNOLOGIES

**1-9-646-1/3, Beside SBH, Vidya Nagar, Hyd - 44**
**Cell : 91772 82869, 9705611769 Ph. 040 - 40253255**

# పుస్తకాలు ఇష్టపడేవారి కోసం ఆన్‌లైన్‌లో .. ఇలా ..!



✍ ఆన్‌లైన్‌లో అనేక సర్వీస్‌లు లభిస్తున్నాయి. వీటితో పాటుగా విజ్ఞానం కూడా లభిస్తుంది. అనేక సైట్స్ నాలెడ్జిని , వ్యాసాల రూపంలో అందిస్తున్నాయి. అనేక మంది తమకు తెలిసిన విషయాలను బ్లాగుల ద్వారా అందిస్తున్నారు. ఇమెయిల్ న్యూస్ లెటర్స్ ద్వారా, జర్నల్స్ ద్వారా, ఇ బుక్స్ ద్వారా .. ఇలా పలు రకాల ఆన్‌లైన్‌లో సమాచారం అందుబాటులో ఉంటుంది. నెటిజన్స్ తమకు ఉపయోగపడే సమాచారాన్ని పుస్తకాల రూపంలో లభిస్తే తప్పకుండా వాటిని పొందాలని చూస్తారు. మనకు ఏదేని పుస్తకం అవసరమైతే అ పుస్తకాన్ని సెర్చింగ్ చేయడం ద్వారా ఆన్‌లైన్‌లో పొందడానికి ప్రయత్నం చేస్తాం. ఇలా కాకుండా ఆన్‌లైన్‌లో వచ్చే పుస్తకాలను తెలుసుకోవడం ఎలా..? ప్రపంచవ్యాప్తంగా ఆన్‌లైన్‌లో అనేక మంది పుస్తకాలను ఉంచుతుంటారు. అయితే ఏఏ పుస్తకాలు ఎక్కడ ఉంచారో తెలిస్తే వాటిని మనం పొందగలం...చదవగలం. ఆన్‌లైన్‌లో కూడా కొత్త కొత్తగా, పుస్తకాలు ఎక్కడ ఉంటున్నాయో మనం తెలుసుకోవాలంటే తెలుసుకోవచ్చు. దీని కోసం పలు రకాల మెథడ్స్ వాడుకలో ఉన్నాయి. ఆన్‌లైన్ ద్వారా కొత్త పుస్తకాలను పరిచయం చేసే పద్ధతుల గురించి తెలుసుకుందాం.

✍ పుస్తకాలను ఇష్టపడే వారు ఇప్పుడు టెక్నాలజీ ద్వారా కూడా తమకు కావాల్సిన పుస్తకాలను పొందవచ్చు. కొన్ని రకాల పుస్తకాలు ఉచితంగా లభిస్తున్నప్పటికీ, మరికొన్నింటి కోసం కాస్త ఖర్చు చేయాల్సి ఉంటుంది. కొత్త కొత్తగా వచ్చే పుస్తకాల గురించి, అప్పటికే ఆన్‌లైన్‌లో ఉన్న పుస్తకాల గురించి తెలియ చేసే పలు పద్ధతులు వాడుకలో ఉన్నాయి. వాటి గురించి ...

1. Google alerts (google.com/alerts) ... గూగుల్ వెబ్‌లో జరిగే వాటి గురించిన అలర్ట్‌ను తెలియ చేయడం కోసం గూగుల్ అలర్ట్స్‌ను అందిస్తుంది. ఇందులో బుక్స్‌ను కూడా ఇన్‌క్లూడ్ చేసుకోవచ్చు. వెబ్‌కు సంబంధించిన (బుక్స్‌తో పాటుగా) అలర్ట్స్‌ను ఎన్ని సార్లు మీకు వస్తూ ఉండాలి అనేది ఆప్షన్స్‌లో ఇవ్వాలి. దీన్ని బట్టి తరుచుగా అలర్ట్స్ వస్తుంటాయి.

2. Track new book (tracknewbook.com) ... కొత్త బుక్స్ వస్తే వెంటనే అలర్ట్స్ రావడానికి ఉపయోగపడే మరో వెబ్‌సైట్. పుస్తకాలను ట్రాక్ చేయడానికి కూడా ఈ వెబ్‌సైట్ ఉపయోగపడుతుంది. పుస్తకం రచయిత, సబ్జెక్ట్, మీ సొంత కీవర్డ్స్‌ను బట్టి కూడా పుస్తకాలను ట్రాక్ చేయవచ్చు.

3. Any new books (anynewbooks.com) ... బుక్ అలర్ట్స్‌ను అందించే మరో సర్వీస్ ఇది. మీ ఇమెయిల్‌కు లింక్ చేసుకోవడం ద్వారా కొత్తగా వచ్చే బుక్ అలర్ట్స్‌ను పొందగలరు.

4. Author alerts (authoralerts.com) ... కొత్త పుస్తకాలను తెలియచేయడంతో పాటుగా పుస్తకాలను రచయితను బట్టి తెలియచేస్తుంది. ఈ సర్వీస్ ద్వారా ఒక్కసారికి 10 అలర్ట్స్‌ను మాత్రమే పొందగలం. అథర్ వైజ్ కాకుండా బుక్‌వైజ్ కూడా అలర్ట్స్‌ను పొందవచ్చు.

5. Product hunt books digest (product hunt.com/books/digest) ... బుక్స్ గురించి తెలియచేయడం కోసం ఇ మెయిల్స్‌ను పంపుతుంది. తద్వారా కొత్త కొత్త బుక్స్ లిస్ట్‌ను మొత్తం ఒకేసారి తెలుసుకోవచ్చు.

6. Book hub (bookhub.com) ... ఆన్‌లైన్‌లో వచ్చే పలు బుక్స్ గురించి తెలియ చేయడమే కాకుండా .. ఏ పుస్తకం ఉచితంగా వస్తుంది, ఏదీ డిస్కౌంట్ రేట్‌లో వస్తుంది .. వంటి విషయాలన్నింటిని ఇది తెలియ చేస్తుంది. పుస్తకాలకు సంబంధించిన పలు అలర్ట్స్‌ను ఇవి అందిస్తాయి.

7. Fictfact (fictfact.com) ... పలు రకాల బుక్ సిరీస్‌లను ట్రాక్ చేసి అందించడంలో ఇది ఉపయోగపడుతుంది. ఇందులో పలు రకాల ఫీచర్స్ ఉన్నాయి. విడుదల అయ్యే పుస్తకాలతో కూడిన క్యాలెండర్‌ను కూడా ఇది అందిస్తుంది.

8. First to read (firsttoread.com) ... మొదటగా ఆన్‌లైన్‌లోనే (స్టాల్స్‌కు వెళ్లడం కంటే ముందు) పొందే విధంగా అనేక బుక్స్‌ను పొందడానికి ఉపయోగపడే ఫీచర్స్‌ను ఇది అందిస్తుంది.

9. Pixel of ink (pixelofink.com) ... ఈ వెబ్‌సైట్ ద్వారా కూడా అలర్ట్స్ వస్తుంటాయి. ఇందులో ప్రమోషన్ కోసం కొత్త బుక్స్‌ను ఉచితంగా ఇవ్వడం అదే విధంగా తక్కువ మొత్తానికే అందచేయడం చేస్తుంటారు. కొత్త రచయితలు ఈ సైట్ ద్వారా తమ పుస్తకాలను ప్రమోట్ చేసుకోవచ్చు.

10. IFTTT (ifttt.com) ... కొత్తగా Kindle books విడుదల అయిన వెంటనే అలర్ట్‌ను ఈ సైట్ ద్వారా పొందవచ్చు. న్యూయార్క్ టైమ్స్ బెస్ట్ సెల్లర్‌గా ఉండే పలు రకాల బుక్స్‌ను ఇది అందిస్తుంది.

11. Book vibe (bookvibe.com ... సోషల్ నెట్‌వర్కింగ్ వెబ్‌సైట్స్‌లో అనేక విషయాల గురించి చర్చ జరుగుతూ ఉంటుంది. వీటిలో కూడా పుస్తకాల గురించి, అలాగే కొత్తగా విడుదల అయ్యే పుస్తకాల గురించి కూడా చర్చలు ఉంటాయి. సోషల్ మీడియా సైట్స్‌లో కూడా పుస్తకాల గురించి తెలుసుకోవచ్చు. రానున్న రోజుల్లో ఈ సైట్స్ ద్వారా కూడా పుస్తకాలను ఇచ్చి పుచ్చుకోవడం చేయవచ్చు.

ఈ సర్వీస్ ద్వారా ట్విట్టర్ ఫీడ్స్‌ను స్కాన్ చేసి అక్కడ ఉండే పుస్తకాలకు సంబంధించిన విషయాలను అందిస్తుంది.

12. Goodreads (goodreads.com) ... అమోజాన్ సంస్థ రన్ చేసే ఈ వెబ్‌సైట్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. దీని ద్వారా మీరు వర్చువల్ బుక్ షెల్ఫ్‌ను నిర్వహించవచ్చు. బుక్ లిస్ట్‌ను ఫాలో అవుతూ మీరే సొంతంగా ఒక లిస్ట్‌ను లేదా షెల్ఫ్‌ను నిర్వహించుకునే వీలుంది.

13. Glose (glose.com) ... ఈ సర్వీస్ ద్వారా 3 లక్షలకు పైగానే బుక్స్ కలెక్షన్‌ను పొందవచ్చు. వీటిని ల్యాప్‌టాప్, ట్యాబ్లెట్, స్మార్ట్‌ఫోన్ వేటిలోనైనా సులువుగా చదువుకునే వీలుంది.

14. Whatshould i read next (whatshouldireadnext.com) ... బుక్స్ గురించి చెప్పే, అలాగే బుక్స్‌ను రెకమెండ్ చేసే సింపుల్ సర్వీస్. ఈ సర్వీస్‌లో కూడా పెద్ద మొత్తంలో బుక్ డేటాబేస్ ఉంది. దీని ద్వారా కావాల్సిన వాటి కోసం సెర్చింగ్ చేసి పొందవచ్చు.

15. Chasebook (chasebook.co) ... కావాల్సిన బుక్స్‌ను అందించే, కొత్తగా వచ్చే బుక్ అలర్ట్స్‌ను అందించే మరో సర్వీస్.

***సోషల్ మీడియాలో కూడా ...***

నేడు ప్రతి విషయానికి చర్చావేదికగా సోషల్ మీడియా నడుస్తుంది. సోషల్ మీడియా ద్వారా పుస్తకాలకు సంబంధించిన అనేక విషయాలు తెలుస్తాయి. "Facebook, twitter, pinterest, youtube .. వంటి వెబ్‌సైట్స్ ద్వారా పుస్తకాల గురించిన విషయాలు కూడా తెలుస్తాయి.




16. ఫేస్‌బుక్ ద్వారా గమనిస్తే .. మార్క్ జుకెర్‌బర్గ్ పుస్తకాలకు సంబంధించిన విషయాలు తెలియచేయడం కోసం "Year of books" అనే పేజీని తయారు చేసి నిర్వహిస్తున్నారు. ఇవే కాకుండా ఇంకా అనేక ఇతర పుస్తకాలకు సంబంధించిన పేజీలు కూడా ఫేస్‌బుక్‌లో ఉంటాయి.

17. ట్విట్టర్ ద్వారా ... ట్విట్టర్ ద్వారా ట్వీట్స్ వదలడమే కాకుండా పుస్తకాలకు సంబంధించిన వివరాలను కూడా తెలుసుకునే ప్రయత్నం చేయవచ్చు. Hashtag (#) ల ద్వారా పుస్తకాల

KP COMPUTERS
Printers Servicing, Toners & Catridge Refilling

DOORSTEP SERVICE
H.Sudeer Babu
Cell : 90322 19376


వివరాలను డిస్కవర్ చేసుకొండి. ఉదాహరణకు #fridayreads, #booklovers ... వంటివి.

18. Pinterest ద్వారా ... సోషల్ మీడియా సైట్స్‌లో ఈ సైట్ కూడా బాగా ప్రాచుర్యాన్ని పొందింది. దీని ద్వారా "Book worms, petra brown, book humor" .... వంటి వాటి ద్వారా ఈ సైట్ పుస్తకాల వివరాలను అందిస్తుంది.

19. Tumble, youtube, reddit ... వంటి సోషల్ మీడియా సైట్స్ కూడా బుక్స్‌కు సంబందించిన వివరాలను అందిస్తున్నాయి. యుట్యూబ్‌లో "Book TV, books and quills.. వంటి చానల్స్ చక్కగా పస్తక సమాచారాన్ని అందిస్తాయి. reddit అనే మరో సోసల్ టూల్ .. Book club, book lists, free e books, audio books.. వంటి పలు సోర్స్‌లను అందిస్తుంది. ప్రస్తుత పరిస్థితులలో సోషల్ మీడియాను సమర్దవంతంగా ఉపయోగించుకుంటే అనేక ప్రయోజనాలు పొందే వీలుంది. పుస్తకాలకు సంబందించినంత వరకు మొదటగా చెప్పుకునే పలు రకాల వెబ్‌సైట్స్‌తో పాటుగా, సోషల్ మీడియా వెబ్‌సైట్స్ కూడా ఉపయోగపడే చక్కటి సమాచారాన్ని అందిస్తున్నాయి. అనేక మంది సోషల్ మీడియాలో ఉండటం వలన పలు రకాల విషయాలు తెలుస్తూ ఉంటాయి. భవిష్యత్తులో సోషల్ మీడియా ద్వారా పుస్తకాలు షేర్ చేసుకోవడం, రెంట్‌కు ఇవ్వడం చేసుకోవచ్చు.

20. The New York Times Bestsellers (http://www.nytimes.com/best-sellers-books/overview.html) ... మార్కెట్లో కాపీలు అమ్ముడు పోయేదాన్ని బట్టి ప్రస్తుతం అందుబాటులో ఉన్న పుస్తకాలు గురించిన సమాచారాన్ని అందిస్తుంది. ప్రింట్ & ఇ బుక్స్‌లో ఏవి ఉన్నాయో ప్రత్యేకంగా తెలియచేస్తూ ఒక బుక్‌లెట్‌ను ఈ సైట్ అందిస్తుంది. ఈ సైట్‌తో పాటుగా "The New Yorker – Books & Fiction, The New York Review of Books ... వంటి వెబ్‌సైట్స్ కూడా బుక్ రెకమెండేషన్స్‌ను తెలియచేస్తాయి.

21. Brainpickings (brainpickings.org) ... వెబ్‌లో ఉన్న సమాచారాన్ని బట్టి, అలాగే మార్కెట్లో ఉన్న బుక్స్‌ను బట్టి పలు రకాల బుక్ రెకమెండేషన్స్‌ను, అర్టికల్స్‌ను ఈ వెబ్‌సైట్ ద్వారా అందిస్తున్నారు. ఇందులో ప్రత్యేకంగా ఉండే లిటరరీ జూక్‌బాక్స్




http://literaryjukebox.brainpickings.org/ లింక్ చాలా చక్కగా ఉపయోగపడుతుంది. బుక్ పిక్కింగ్స్ http://bookpickings.brainpickings.org/ అనే మరో లింక్ కూడా ఉపయోగపడుతుంది.

22. Farnam Street (farnamstreetblog.com) ... వాల్‌స్ట్రీట్ జర్నల్ మెచ్చిన మరో వెబ్‌సైట్. ఆన్‌లైన్‌లో ఉండే బెస్ట్ న్యూస్ లెటర్స్‌లో ఈ వెబ్‌సైట్ ఒకటి. పలు రకాల బుక్స్‌ను ఈ వెబ్‌సైట్ రెకమెండ్ చేస్తుంది.

23. The Staff Recommends (thestaffrecom mends.com) ... ఇదో ప్రత్యేక వెబ్‌సైట్. ఈ వెబ్‌సైట్‌ను నిర్వహించే వారు చదివిన మంచి పుస్తకాలను ఈ వెబ్‌సైట్ ద్వారా నెటిజన్స్‌కు రెకమెండ్ చేస్తుంటారు. పుస్తకాల గురించి వ్యాసాల రూపంలో తెలియచేయడం ద్వారా (Reco) వీరికి అఫ్లియేట్ మార్కెటింగ్ రూపంలో కొంత మొత్తం వస్తుంది.

24. Project Gutenberg (gutenberg.org) ... ఇప్పటి వరకు చెప్పుకున్నవే కాకుండా ఇంకా అనేక ఇతర ఆన్‌లైన్ సర్వీస్‌లు కూడా పుస్తకాల గురించి మనకు తెలియచేస్తాయి. ఒక మంచి పుస్తకం మనం చదివితే జీవితంలో ఎన్నో మార్పులు రావచ్చు, ఎన్నో తెలియని విషయాలను తెలుసుకోవచ్చు. అందుబాటులో ఉన్న మరికొన్నింటి గురించి పరిశీలిస్తే ... ప్రాజెక్ట్ గుటెన్‌బర్గ్ అనే సైట్ పలు రకాల ఇ బుక్స్ గురించి తెలియచేస్తుంది. వీటిలో చాలా వరకు ఉచితంగా కూడా లభిస్తాయి. "plain text, HTML, PDF, EPUB, MOBI" .. వంటి పలు రకాల బుక్ ఫార్మాట్స్ కూడా ఇక్కడ అందుబాటులో ఉన్నాయి.

25. Online Book Clubs ... ఆన్‌లైన్‌లో బుక్ క్లబ్స్ కూడా ఉన్నాయి. ఇవి కూడా బుక్స్‌ను గమనిస్తూ మనకు తెలియచేస్తుంటాయి. అప్పటికే బుక్స్‌ను వెతికి వాటిని గమనిస్తూ, మనకు తెలియచేయడం ద్వారా మనకు చాలా సమయం ఆదా అవుతుంది.

ప్రత్యేకంగా పుస్తకాల గురించి తెలియచేస్తే Podcasts కూడా ఆన్‌లైన్‌లో ఉన్నాయి. వీటిని ఫాలో అవ్వడం ద్వారా పుస్తకాల గురించి ఎప్పటికప్పుడు మనకు తెలుస్తూ ఉంటుంది.

### సోషల్ మీడియాలో కూడా ...

ఇప్పటి వరకు చెప్పుకున్నవే కాకుండా ఇంకా అనేక ఇతర వెబ్‌సైట్స్ కూడా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి. పుస్తకాల గురించి ఇక్కడ చెప్పుకునే వెబ్‌సైట్స్ అన్నీ కూడా ప్రత్యేకంగా పుస్తక సమాచారం కోసమే ఉన్నాయి కావున వీటి ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉండే అనేక పుస్తకాల గురించి మనకు తెలుస్తుంటాయి. చాలా వరకు సైట్స్ ఉచితంగా కూడా ఇ బుక్స్‌ను అందిస్తుంటాయి. ఏదేని పుస్తకం నచ్చితే కొని చదవడం ద్వారా తెలియని ఎన్నో విషయాలను తెలుసుకోగలం.

26. Mind the book (mindthebook.com) ... అనేక విషయాల గురించి మనకు సందేహాలు వస్తుంటాయి. ఈ క్రమంలో




మనకు తెలియని విషయాలు గురించి తెలుసుకోవాలంటే ఎలా..? ఏ పుస్తకంలో అ విషయాలు ఉంటాయి. దీని గురించి ఈ వెబ్‌సైట్ తెలియచేస్తుంది. మనకు తెలియని వాటి గురించి చెప్పితే, వాటికి సరిపడే బుక్ గురించి తెలియచేస్తుంది.

27. Book Daily (bookdaily.com) ... దాదాపుగా 60 వేలకు పైగా బుక్ లింక్స్‌ను ఈ వెబ్‌సైట్ అందిస్తుంది.

28. Which book (www.openingthebook.com/whichbook/default.aspx ) ... మీకు ఎటువంటి బుక్ కావాలో తెలియచేస్తే, వాటికి సంబంధించిన సమాచారాన్ని ఈ వెబ్‌సైట్ అందిస్తుంది.


ఆన్‌లైన్‌లో రీడర్స్ అవసరాన్ని బట్టి, అనేక పుస్తకాలు ఉన్నాయి. ఇంటర్నెట్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉండే అనేక మంది తమ పుస్తకాలను వెబ్‌సైట్స్ ద్వారా ప్రమోట్ చేస్తుంటారు.

29. Love Reading (UK) - lovereading.co.uk
30. Block shelf - blockshelf.com
31. Book browse - bookbrowse.com
32. Book reporter - bookreporter.com
33. Reading stash - readingstash.com

ఇక్కడ చెప్పుకునే అనేక వెబ్‌సైట్స్ పలు రకాల బుక్స్‌ను గురించి అందిస్తున్నాయి. ప్రతి వెబ్‌సైట్ ఉద్దేశ్యం బుక్స్‌ను రెకమెండ్ చేయడమే అయినప్పటికీ, ఈ వెబ్‌సైట్స్ పలు రకాల ఫీచర్స్‌తో పుస్తకాల ప్రియులను అలరిస్తున్నాయి. పస్తక పఠనమే తగ్గిపోయిన ఈ రోజుల్లో పలానా పుస్తకం చదవమని చెప్పేవారు కూడా తగ్గిపోయారు. కానీ ఆన్‌లైన్‌లో మాత్రం అనేక పుస్తకాలను తెలియచేసే అనేక వెబ్‌సైట్స్ అందుబాటులోకి వచ్చాయి.

పస్తక సమాచారాన్ని మరిన్ని వెబ్‌సైట్స్ ...

34. Dripread - dripread.com
35. Get flash notes - getflashnotes.com
36. Dailylit - dailylit.com
37. Nuggets - getnugget.co
38. Newyork public library - nypl.org
39. Dear reader - dearreader.com




వీటిలో ఉచితంగా బుక్స్ అందించడంతో పాటు, ప్రింట్ ఎడిషన్స్ గురించి, మార్కెట్లో ఉన్న వాటి గురించి, త్వరలో రానున్న వాటి గురించి, లేటెస్ట్‌గా విడుదల అయిన వాటి గురించి ... ఇలా అనేక రకాల పుస్తకాల గురించి ఈ వెబ్‌సైట్స్ తెలియచేస్తున్నాయి. వీటితో పాటుగా కొనుగోలు చేయాంటే బాగా ప్రాచుర్యాన్ని పొందిన వెబ్‌సైట్స్ "amazon, ebay, flipkart, magzter, kinige, apple i books, google books, flipkart" .. మొదలైనవి. వీటి ద్వారా నచ్చిన పుస్తకాలను క్రెడిట్ కార్డు ద్వారా కొనుగోలు చేసి, నేరుగా మీ ఇంటికే తెప్పించుకోవచ్చు. కొన్ని రకాల యాప్స్ ద్వారా కూడా నేరుగా మొబైల్‌లోనే బుక్‌ను ( ఇ బుక్) డౌన్‌లోడ్ చేసుకుని చదువుకోవచ్చు.

### స్మార్ట్ ఫోన్‌లో సులువుగా ఇలా ...

స్మార్ట్ ఫోన్‌లోనే కావాల్సిన పుస్తకాలను చదవాలంటే పలు రకాల యాప్స్ అందుబాటులోకి వచ్చాయి. వీటిలో "Daily hunt" యాప్ ఒకటి. ఈ యాప్ ద్వారా కంప్యూటర్స్ ఫర్ యు మ్యాగజైన్ కూడా ఆన్‌లైన్‌లోనే చదువుకునే వీలుంది. ఈ యాప్‌ను ఉచితంగా "Google play store" నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత తెలుగు లాంగ్వేజీని సెలెక్ట్ చేసుకోవాలి. ఇప్పుడు ఇక్కడ "Computers for you" అని సెర్చింగ్ చేయడం ద్వారా మొత్తం కంప్యూటర్ ఫర్ యు పుస్తకాలు ఈ యాప్‌లో కన్పిస్తాయి. మీకు నచ్చిన పుస్తకాన్ని ఇక్కడే డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. నేరుగా మీ మొబైల్ బ్యాలెన్స్‌లో కానీ క్రెడిట్ కార్డు ద్వారా కానీ డబ్బులు చెల్లించవచ్చు. ఈ యాప్‌లో ఇతర లాంగ్వేజీలకు సంబంధించిన పుస్తకాలు కూడా లభిస్తాయి.

# బెస్ట్ టిప్స్ & ట్రిక్స్ ఫాంట్స్ , విండోస్ కీస్ బ్రౌజింగ్ బెస్ట్ 3 టిప్స్



✍ ఫాంట్స్ లభించడం లేదా .. అయితే సులువుగా పొందడం ఎలాగో ఇక్కడ తెలుసుకుందాం. విండోస్‌లో మనకు తెలియని పలు రకాల ముఖ్యమైన షార్ట్‌కట్ కీస్ గురించి తెలుసుకుందాం. నిత్యం మనం బ్రౌజింగ్ చేసుకుంటూ ఉంటాం. ఈ బ్రౌజింగ్ చేసే సమయంలో తప్పకుండా తెలుసుకోవాల్సిన ముఖ్యమైన మూడు రకాల టెక్నిక్స్ గురించి తెలుసుకుందాం.

## ఫాంట్స్ సమస్య తీరాలంటే ...

✍ డిజైనింగ్ & డిటిపి ఉపయోగించే వారికి ఫాంట్స్ విలువ ఏమిటో తెలిసే ఉంటుంది. మనం తయారు చేసే డాక్యుమెంట్‌లో డిఫాల్ట్‌గా విండోలో వచ్చే ఫాంట్స్ కాకుండానే ప్రత్యేకంగా కొన్ని రకాల ఫాంట్స్‌ను మనం ఉపయోగిస్తూ ఉండాలి. అలాగే బయటి నుంచి మనం ఏదేని ఫైల్‌ని తెచ్చుకున్నప్పుడు కూడా, అదే రకమైన టెక్స్ట్ ఫాంట్ మన వద్ద ఉండాలి. లేకుంటే ఫాంట్ మిస్సింగ్ అనే ఎర్రర్ వస్తుంది. డిజైనింగ్ చేసే వారికి తరుచుగా ఫాంట్స్ సమస్యలు వస్తూ ఉంటాయి. కొత్తగా సిస్టమ్‌లోకి ఫాంట్స్ కావాలంటే ఇంటర్నెట్‌లో సెర్చింగ్ చేసి ఫాంట్స్‌ను డౌన్‌లోడ్ చేసుకుని సిస్టమ్‌లోని ఫాంట్స్ ఫోల్డర్‌లోకి కాపీ చేసుకోవాలి. ఏదేని ఫాంట్ మిస్ అయినప్పుడు అ రకం ఫాంట్ కోసం మనం నెట్ ద్వారా సెర్చింగ్ చేసి డౌన్‌లోడ్ చేసుకుంటాం. కొత్తగా మనకు ఏవేని ఫాంట్స్ కావాల్సినప్పుడు కూడా నెట్ ద్వారానే తీసుకుంటాం.

ఫాంట్స్‌ను ఇంటర్నెట్ ద్వారా సెర్చింగ్ చేసి తీసుకునే సమయంలో చాలా సమస్యలు వస్తుంటాయి. కావాల్సిన ఫాంట్ అంత సులువుగా లభించదు. ఫాంట్‌తో పాటు ఇతర సాఫ్ట్‌వేర్స్ డౌన్‌లోడ్ అవుతూ ఉంటాయి. ఇలా ఫాంట్ సమస్య రాకుండా ఉండాలంటే, సులువుగా కావాల్సిన ఫాంట్స్‌ను పొందాలంటే ఉపయోగపడే వెబ్‌సైట్స్ గురించి ఇక్కడ తెలుసుకుందాం.

Font Fling (fontfling.com) : .. వెబ్‌సైట్ ద్వారా చాలా సులువుగా ఫాంట్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ వెబ్‌సైట్‌లోనే కొంత టెక్స్ట్‌ను టైప్ చేసి వివిధ ఫాంట్స్‌ను సెలెక్ట్ చేసుకుంటే ఎలా ఉంటుందో సులువుగా తెలుసుకోవచ్చు. పలు రకాల ఫాంట్స్ టైప్స్‌ను ఇక్కడ చూడవచ్చు. మీకు ఏదేని ఫాంట్ నచ్చితే అక్కడే ఉన్న డౌన్‌లోడ్ బటన్‌ను క్లిక్ చేసి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ వెబ్‌సైట్‌లో టెక్స్ట్‌ను టైప్ చేసి శాంపుల్‌గా ప్రతి ఫాంట్ ఎలా ఉంటుందో తెలుసుకోవచ్చు.

Font Squirrel (fontsquirrel.com) .. పైన చెప్పుకున్న వెబ్‌సైట్ కంటే మరింత చక్కగా ఈ సైట్ ఉపయోగపడుతుంది. అనేక రకాల ఫాంట్స్‌ను ఇక్కడ లభ్యమవడమే కాకుండా, అక్కడే ఉన్న సెర్చింగ్ ద్వారా కావాల్సిన ఫాంట్ కోసం సెర్చింగ్ కూడా చేయవచ్చు. మన వద్ద డేటా ఉన్న ఇమేజ్‌ను నేరుగా అప్‌లోడ్ చేసి అ ఇమేజ్‌లోని ఫాంట్‌కు తగిన ఫాంట్ టైప్‌ను మనం డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

Fontpark (fontpark.net) .. ఈ రెండు రకాల వెబ్‌సైట్స్‌తో పాటుగా ఈ సైట్‌లో కూడా అనేక ఫాంట్స్ ఉంటాయి. ఇందులో వేలకొద్ది ఫాంట్స్ ఉంటాయి. ఈ సైట్‌నుంచి కూడా కావాల్సిన ఫాంట్స్‌ను సులువుగా డౌన్‌లోడ్ చేసుకుని ఉపయోగించవచ్చు.

Font awesome (http://fortawesome.github.io/Font-Awesome/) .. వింగ్‌డింగ్స్, జింగ్‌బ్యాట్ వంటివి కూడా ఫాంట్స్ కిందకే వస్తాయి. ఇవి పలు రకాల ఐకాన్స్‌ను



అందిస్తాయి. డిజైనింగ్‌లో ఇవి కూడా ముఖ్యమే. కొన్ని రకాల ఐకాన్స్ మనకు లభించకపోతే ఇటువంటి ఫాంట్స్‌ను ఈ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని ఉపయోగించవచ్చు.

ఆన్‌లైన్‌లో అనేక ఫాంట్స్ వెబ్‌సైట్స్ ఉన్నప్పటికీ, కొన్ని రకాల సైట్స్ ఫాంట్స్ పేరుతోటే మనల్ని తప్పుదోవ పట్టిస్తుంటాయి. ఫాంట్స్‌ను అందించకుండా ఇతర టూల్స్‌ను, సాఫ్ట్‌వేర్స్‌ను అందిస్తూ ఉంటాయి. సమయం వృధా అవుతూ ఉంటుంది. ఇలా కాకుండా ఉండాలంటే ఖచ్చితంగా ఫాంట్స్ ఎక్కడ లభిస్తాయో తెలియడం ద్వారా మనం సులువుగా కావాల్సిన ఫాంట్‌ను పొందగలం. టెక్స్‌తో ఫాంట్స్ టైప్‌ను చెక్ చేస్తూ మంచిగా అన్పించే ఫాంట్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

## విండోస్ రన్ కమాండ్స్ గమనించండి ...

✍ విండోస్ ఎక్స్‌పి తర్వాత ప్రస్తుతం అనేక మంది విండోస్ 7, విండోస్ 8ని ఉపయోగిస్తున్నారు. ఇటీవలనే విండోస్10 కూడా వాడుకలోకి వచ్చింది. విండోస్‌ను ఇన్‌స్టాల్ చేసుకున్న తర్వాత అనేక మంది విండోస్‌ల ఉండే పలు రకాల ఫీచర్స్, టూల్స్, ముఖ్యమైన రన్ కమాండ్స్ ... వంటి వాటిని గమనించరు. విండోస్ ఓఎస్‌ను కొంత మేరకే ఉపయోగిస్తుంటారు. లేదా సిస్టమ్‌ను స్టార్ట్ చేయడం కోసమే విండోస్ అనుకుంటారు. విండోస్‌ని ఓపెన్ చేసిన తర్వాత మనకు ఉపయోగపడే పలు రకాల టూల్స్‌ను మనం పొందాలంటే రన్ కమాండ్స్ తెలిసి ఉంటే సరిపోతుంది. రన్ కమాండ్ ద్వారా నేరుగా అందులో మనం కమాండ్‌ని టైప్ చేసి కావాల్సిన వాటిని పొందవచ్చు. రన్ కమాండ్ ప్రాంప్ట్‌ను పొందడం చాలా సులువు. కీబోర్డ్‌లో విండోస్ సింబల్ కలిగిన (విండోస్ కీ) కీని మీరు చూసే ఉంటారు. "Windows key + R" కీలను ఒకేసారి ప్రెస్ చేయడం ద్వారా నేరుగా రన్ డయలాగ్ బాక్స్‌ను పొందగలం. ఇందులో కమాండ్స్ టైప్ చేయడం ద్వారా నేరుగా కావాల్సిన వాటిని పొందగలం. రన్ కమాండ్స్‌ను ఇక్కడ లిస్ట్ చేసాం.

### RUN Commands - Action

1. %AppData% - into the prompt and hit Enter, it will instantly open up the Application Data directory for the current account that's logged into Windows.
2. %HomePath% - Your home directory under C:\Users.
3. %ProgramFiles% - The Program Files directory.
4. %WinDir% - The C:\Windows directory.
5. %Temp% - The C:\Temp directory.
6. cmd - Opens the Command Prompt.
7. explorer - Opens a File Explorer window.
8. msconfig - Opens the System Configuration window.
9. regedit - Opens the Registry Editor.
10. devmgmt.msc - Configure devices and hardware. (e.g. disable devices, update drivers, troubleshoot issues)
11. diskmgmt.msc - Manage disk volumes. (e.g. resize disk partitions)
12. perfmon.msc - Monitor system performance. (e.g. memory, hard disks, processors)
13. services.msc - Configure system services. (e.g. disable, start, stop, or restart services)

✍ విండోస్ రన్ కమాండ్ ప్రాంప్ట్‌లో టైప్ చేసి ప్రెస్ చేయడం ద్వారా పై కమాండ్స్ పనిచేస్తాయి. పై కమాండ్స్‌లో మొదటగా ఉన్నది కమాండ్ ఉదాహరణకు %AppData% అని రన్ కమాండ్ ప్రాంప్ట్‌లో టైప్ చేసి ఎంటర్‌కీని ప్రెస్ చేస్తే , అప్లికేషన్ డేటా డైరెక్టరీ ఓపెన్ అవుతుంది.

### ✍ బ్రౌజింగ్‌లో ఈ మూడింటిని అప్లై చేయండి

ఇంటర్నెట్‌ను ఉపయోగించే సమయంలో పలు రకాల టెక్నిక్స్‌ను తెలియడం వలన బ్రౌజింగ్‌ను సులువుగా చేయగలం. బ్రౌజింగ్ చేసే సమయంలో ఎక్కువగా కొత్త, కొత్త విండోలను (సైట్స్‌ను) ఓపెన్ చేస్తూ ఉంటాం. వెబ్‌సైట్స్‌ను క్లోజ్ చేస్తూ ఉంటాం. సైట్స్‌ను ఓపెన్ చేసిన తర్వాత చూస్తూ ఉంటాం. అలాగే అవసరం లేని వాటిని క్లోజ్ చేస్తాం.

వెబ్‌సైట్స్‌ను ఓపెన్ చేసిన తర్వాత వెబ్‌పేజీలో డేటా కింద కూడా ఉంటుంది. దీన్ని సులువుగా నావిగేట్ చేయాలంటే నేరుగా మౌస్‌లోని స్క్రోల్ వీల్‌ను మూవ్ చేస్తూ ఉండాలి. దీన్ని ముందుకు, వెనక్కి మూవ్ చేయడం ద్వారా సులువుగా వెబ్‌పేజీ మూవ్ అవుతూ ఉంటుంది.

ఇలా కాకుండా వెబ్‌పేజీ ఓపెన్ అయిన తర్వాత నేరుగా స్పేస్‌బార్‌ని (Spacebar) ప్రెస్ చేయడం ద్వారా వెబ్‌పేజీలోని కింది భాగానికి రావచ్చు. అలాగే Shift + Spacebar ని ప్రెస్ చేయడం ద్వారా వెబ్‌పేజీలో పైభాగానికి సులువుగా చేరగలం. ఇలా నావిగేట్ చేయడం సులువుగా ఉండటం వలన బ్రౌజింగ్ వేగంగా సులువుగా చేయగలం.

ముఖ్యమైన మరో టిప్ .. ఇది సమయాన్ని చాలా వరకు ఆదా చేస్తుంది. అలాగే క్లోజ్ చేసిన విండోల కోసం మళ్లీ వెతకాల్సిన అవసరం లేకుండానే వెబ్‌పేజీలను ఓపెన్ చేయవచ్చు. మీరు అనేక వెబ్‌పేజీలను ఓపెన్ చేసి ఉంటారు. వాటిని తిరిగి క్లోజ్ చేసి ఉంటారు. క్లోజ్ చేసిన వాటిని తిరిగి ఓపెన్ చేయడం చాలా సులువు.

"Shift + Ctrl" అనే రెండు కీలను ప్రెస్ చేసి ఉంచి, తర్వాత "T" లెటర్‌ను ప్రెస్ చేయడం ద్వారా క్లోజ్ అయిన వెబ్‌పేజీలు రివర్స్‌లో ఓపెన్ అవుతుంటాయి. Shift + Ctrl రెండింటిని ప్రెస్ చేసి పట్టుకుని "T" ప్రెస్ చేస్తే ఒక్క వెబ్‌పేజీ ఓపెన్ అవుతుంది. ఇలా ఎన్ని సార్లు "T" ప్రెస్ చేస్తూ ఉంటే అన్ని సార్లు క్లోజ్ అయిన వెబ్‌పేజీలు తిరిగి ఓపెన్ అవుతుంటాయి. అలాగే వెబ్‌పేజీలు క్లోజ్ చేయడం, ఓపెన్ చేయడం, డౌన్‌లోడ్స్‌ను చూడటం .. ఇలా ప్రతి దానికి కూడా షార్ట్‌కట్ కీస్ ఉన్నాయి.